www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3   సంచిక -314   గురువారం19 ఫిబ్రవరి 2026   ఎడిటర్ : మారేపల్లి అశోక్   పేజీలు -8   వెల - 3/-   01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..



2లో.

- తెలంగాణలో రెండు స్థానాలకు ఎన్నికలు
- 10 రాష్ట్రాల్లోని 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు
- ఈ నెల 26న నోటిఫికేషన్ విడుదల
- మార్చి 16న ఎన్నికలు, అదే రోజు ఓట్ల లెక్కింపు

## దేశీయంగా హామర్ క్షిపణులు ఉత్పత్తి



2లో.

- ఇప్పటికే రష్యా సహకారంతో బ్రహ్మోస్ క్షిపణులను తయారు చేస్తున్న ఇండియా
- తాజాగా ఫ్రాన్స్ సహకారంతో హామర్ క్షిపణులను తయారు చేయనున్న భారత్
- ఆపరేషన్ సిందూర్ సమయంలో హామర్ క్షిపణులను వాడిన ఇండియా

## దేశం పరువు తీశారు

### చైనా రోబోను మనదిగా చూపించి అవమానించారు..



- చైనా మీడియా ఎగతాళి చేస్తోంది: రాహుల్ గాంధీ
- ఏఐ ఇంపాక్ట్ సదస్సులో గల్గోటియాస్ వర్సిటీ స్టాల్ ఏర్పాటు
- చైనా అభివృద్ధి చేసిన రోబోను తమదిగా పేర్కొంటూ స్టాల్‌లో ప్రదర్శన
- కేంద్రం పీఆర్ స్టంట్స్ చేస్తోందని రాహుల్ గాంధీ ఆగ్రహం
- చైనా అభివృద్ధి చేసిన రోబోను మనదిగా చూపించారని ఆగ్రహం



2లో.

## వడ్డీతో సహ తిరిగిస్తాం

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం
- క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునే కుట్రలో భాగమే ఈ అరెస్ట్ అని ఆరోపణ
- అధికార పార్టీకి కొందరు పోలీసులు తొత్తులుగా మారారని విమర్శ
- సుమన్‌ను బేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వానికి డిమాండ్

# క్యూర్ పాలన





- గ్రీన్ ఎనర్జీకి ప్రాధాన్యత
- వేగవంతమైన అభివృద్ధి కోసం రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజన
- పట్టణాభివృద్ధిలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం
- : ముంబయి 'క్లైమేట్ వీక్' సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్/ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

ప్రపంచ పరిరక్షణకు గ్రీన్‌ఎనర్జీ కీలకమని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రీన్‌ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నట్టు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో దీన్ని ప్రోత్స హిస్తున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో 30 లక్షలకుపైగా పంప్‌సెట్లు, దాదాపు 50 లక్షల గృహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు. బొగ్గు, సాంప్రదాయ ఇంధన వనరుల నుంచి సోలార్, గ్రీన్ ఎనర్జీ వైపు మార్చడమే తమ ప్రధాన లక్ష్య మన్నారు. మహారాష్ట్ర ముంబయి బాంద్రా కుర్లా జియో కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం ఆ ప్రభుత్వం నిర్వహించిన 'క్లైమేట్ వీక్' సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. **మిగతాది** 2లో...

## సాంకేతిక పరివర్తనకు భారత్ నాంది

- భారత్ ఒక గొప్ప సాంకేతిక పరివర్తన దశలో ఉందన్న సుందర్ పిచాయ్
- దేశ భవిష్యత్తును ఏఐ నిర్దేశించబోతోందని ఉద్ఘాటన
- ప్రధాని మోదీతో భేటీ, ఏఐపై సహకారానికి చర్చలు
- గూగుల్ జెమినైకి భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని వెల్లడి
- అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో కలిసి విద్యార్థులకు కోడింగ్, రోబోటిక్స్



**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. 2లో...



2లో.

## ఎట్టకేలకు బయటికి

- అంబటి రాంబాబుకు బెయిల్.. కస్టడీ పిటిషన్ కొట్టివేత
- సంక్రాంతి లక్కీడ్రా కేసు
- బెయిల్ రావడంతో జైలు నుంచి విడుదల కానున్న అంబటి
- జనవరి 31 నుంచి జైల్లో ఉన్న వైసీపీ మాజీ మంత్రి

## ధరణి దోపిడిపై ఉక్కుపాదం

- తీగలాగితే డొంక కదిలినట్లుగా ధరణి వ్యవహారం
- అక్రమాలపై కఠిన చర్యలు తప్పవు
- కోడ్ ఆడిట్‌కు ఆదేశాలు : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,/ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

తీగ లాగితే డొంక కదిలినట్లుగా ధరణి పోర్టల్ వ్యవహారం ఉందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ప్రజల ఆస్తుల రక్షణకు నిర్మించవలసిన వ్యవస్థనే ఆనాటి ప్రభుత్వంలోని కొంతమంది ప్రముఖులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకున్నారని **మిగతాది** 2లో...




## విశాఖ తీరంలో నౌకాదళ బలం

### విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి

-ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం



5లో.

## చెరువులో శవమై తేలిన నిందితుడు

- అన్నమయ్య జిల్లాలో ఏడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య
- పోలీస్ కస్టడీ నుంచి తప్పించుకున్న నిందితుడు కులవర్ధన్
- కనసానిపల్లి చెరువులో శవమై తేలిన నిందితుడు
- ఇది ఆత్మహత్యేనని ప్రాథమికంగా భావిస్తున్న పోలీసులు



**అన్నమయ్య /ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లాలో ఏడేళ్ల బాలికపై అత్యాచారం, హత్య కేసులో నిందితుడు పోలీసుల కస్టడీ నుంచి తప్పించుకుని, ఆ తర్వాత చెరువులో శవమై తేలాడు. 2లో...

## బాల్క సుమన్ అరెస్ట్

- 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించిన మంచిర్యాల కోర్టు
- సుమన్‌తో పాటు మరో ముగ్గురిని కూడా జైలుకు తరలింపు
- క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఘటన

**మంచిర్యాలఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

మంచిర్యాల జిల్లాలో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసిన ఘటనలకు సంబంధించి బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు మంచిర్యాల మేజిస్ట్రేట్ కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఆయనతో పాటు మరో ముగ్గురికి కూడా కోర్టు రిమాండ్ ఆదేశాలు జారీ చేసింది. మంత్రి వివేక్ వెంకటస్వామి కాన్వాయ్‌పై దాడి, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలతో 2లో...



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల..

**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

రాజ్యసభ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలోని రెండు స్థానాలు సహా 10 రాష్ట్రాల్లో 37 రాజ్యసభ స్థానాలకు ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 26వ తేదీన ఎన్నికల నోటిఫికేషన్, మార్చి 16న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపింది. తెలంగాణ నుంచి సురేశ్ రెడ్డి, అభిషేక్ సింఘ్వీలతో పాటు 37 మంది పదవీ కాలం ఏప్రిల్ నెలతో ముగియనుంది.

మహారాష్ట్రలో 7, ఒడిశా 4, తమిళనాడు 6, పశ్చిమ బెంగాల్ 5, అసోం 3, బీహార్ 5, ఛత్తీస్‌గఢ్ 2, హర్యానా 2, హిమాచల్ ప్రదేశ్ 1, తెలంగాణలో 2 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 26న నోటిఫికేషన్ విడుదల, మార్చి 5 నామినేషన్ దాఖలు చేయడానికి చివరి గడువు, మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారు.

# దేశీయంగా హామర్ క్షిపణులు ఉత్పత్తి

**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

మేకిన్ ఇండియాలో భాగంగా ఇప్పటికే భారత్ పలు ఆయుధాలను సొంతంగా తయారు చేస్తోంది. రష్యా సమన్వయంతో శత్రు భయంకర బ్రహ్మోస్ క్షిపణులను ఇండియా తయారు చేస్తున్న సంగతి తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ సమయంలో బ్రహ్మోస్ క్షిపణుల దెబ్బకు పాకిస్థాన్ బెంబేలెత్తిపోయింది. తాజాగా భారత్ మరో ముందడుకు వేసింది. ఫ్రాన్స్ సహకారంతో భారత్ దేశీయంగా హ్యామర్ క్షిపణులను తయారు చేయనుంది. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్ ప్రధాని మోదీ మధ్య దీనిపై ఒప్పందం కుదిరింది. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ ఈ క్షిపణులను కూడా వాడింది.

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వద్ద ఉన్న రఫేల్ యుద్ధ విమానాలకు హామర్ క్షిపణులను జోడించారు. తాజాగా మరో 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలుకు భారత రక్షణ శాఖ క్లియరెన్స్ ఇచ్చింది. వీటికోసం అదనంగా హామర్ క్షిపణులు తయారు చేయాల్సి ఉంటుంది. స్వదేశీ తేజస్ యుద్ధ విమానాలకు కూడా ఈ క్షిపణులను జోడించనున్నారు. ఈ క్షిపణులను ఇండియాలోనే భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్ సంయుక్తంగా తయారు చేయనున్నాయి.

మేకిన్ ఇండియా ప్రోగ్రామ్‌లో భాగంగా హెచ్125 హెలికాప్టర్లను కూడా స్వదేశీయంగా తయారు చేయనున్నారు. కర్నాటకలోని వేమగాల్‌లో అసెంబ్లింగ్ యూనిట్ ప్రారంభమైంది. వీటిని యూరోపియన్ సంస్థ ఎయిర్‌బస్, భారత్‌కు చెందిన టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంయుక్తంగా తయారు చేస్తున్నాయి. ఇది లైట్ మల్టీరోల్ హెలికాప్టర్. మంచు పర్వతాల్లోనూ సత్తా చాటుతుంది. హిమాలయాల్లోని ఎవరెస్ట్ శిఖరం అంత ఎత్తు వరకు ఇది ఎగరగలదు.

# ఎట్టకేలకు బయటికి

## అంబటి రాంబాబుకు బెయిల్.. -కస్టడీ పిటిషన్ కొట్టివేత

**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

2023 సంక్రాంతి లక్కీ డ్రా కేసులో మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. అంబటిని కస్టడీకి కోరుతూ పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. ఈ క్రమంలో, జనవరి 31 నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న అంబటి ఇప్పుడు బయటకు రావడం ఖాయమైంది.ఇటీవల మరో రెండు కేసుల్లో అంబటికి బెయిల్ మంజూరు అయిన తర్వాత... ఆయనపై సంక్రాంతి లక్కీ డ్రా కేసులో పీటీ వారెంట్ జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ కేసులో కూడా గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దాంతో అంబటి జైలు నుంచి విడుదల కానున్నారు. ఈ నేపథ్యంలో, వైసీపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. అంబటిపై సంక్రాంతి లక్కీ డ్రా కేసును ఒక జనసేన నాయకుడు పెట్టిన సంగతి తెలిసిందే.. జైలు నుంచి విడుదైలన అనంతరం అంబటి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ నా ఇంటిపై దాడి చేశారు. నన్ను హింసించారు. నా భార్య,పిల్లల్ని తరిమారు. నా కార్లను ధ్వంసం చేశారు. నా ఇల్లు తగలబెట్టేందుకు యత్నించారు. ఐ డోంట్ కేర్. బాధితుణ్ని ఇరవై రోజుల పాటు జైలు లోపల పెట్టారు. నిందితులను వదిలేశారు. పార్టీలకు అతీతకంగా దాడిని ఖండించిన వారికి నా కృతజ్ఞతలు. దేవుడున్నాడు. ధర్మమే గెలుస్తోందని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

# దేశం పరువు తీశారు

**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం చైనా రోబోడాగ్‌ను తాము అభివృద్ధి చేసినట్లుగా పేర్కొంటూ ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. ఈ వివాదం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సదస్సులో నుంచి గల్గోటియాస్ విశ్వవిద్యాలయానికి ఉద్వాసన పలికింది. ఈ వివాదంపై లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పందించారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సును అధ్వానంగా నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

భారత్ ప్రతిభను ప్రపంచానికి చూపకుండా పీఆర్ స్టంట్ చేస్తున్నారని ఆరోపించారు. భారతీయుల డేటాను అమ్మకానికి పెట్టి చైనా ఉత్పత్తులతో షో చేస్తున్నారని విమర్శించారు. చైనా అభివృద్ధి చేసిన రోబోలను మనవిగా చూపించి అవమానాలకు గురి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సమ్మిట్‌ను ఒక జోక్‌గా మార్చారని మండిపడ్డారు. భారతదేశం ప్రతిభను కనబర్చాల్సిన చోట ఈ తీరు దారుణమని అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఏఐ సదస్సు ద్వారా ప్రపంచవ్యాప్తంగా దేశాన్ని నవ్వులపాలు చేసిందని అన్నారు. చైనా రోబోలను మనవిగా ప్రదర్శించినందుకు ఆ దేశ మీడియా మనల్ని ఎగతాళి చేస్తోందని అన్నారు. ఇది దేశానికి నిజంగా ఇబ్బందికరమైన పరిణామమని అన్నారు.

# బాల్క సుమన్ అరెస్ట్

(మొదటి పేజి తరువాయి)

మంగళవారం రాత్రి ఆయనపై కేసు నమోదైంది. దాంతో పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపర్చారు.వివరాల్లోకి వెళితే, మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికల సందర్భంగా మంగళవారం ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. ఎక్స్ అఫీషియో సభ్యునిగా ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చిన రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ వంశీ కృష్ణ కాన్వాయ్‌ను బీఆర్ఎస్ శ్రేణులు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో మంత్రి కాన్వాయ్‌పై రాళ్లదాడి జరిగింది. ఈ ఘటనలో మంత్రి ప్రయాణిస్తున్న కారు అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ దాడికి బాల్క సుమన్ నాయకత్వం వహించారని, పోలీసుల బారికేడ్లను స్వయంగా ఆయనే మంత్రి కాన్వాయ్‌పైకి విసిరారని ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించిన వీడియో ఫుటేజీలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఈ ఘటనపై మంత్రి వివేక్ తీవ్రంగా స్పందించారు. బాల్క సుమన్ గూండాలతో తనపై హత్యాయత్నం చేయించారని ఆరోపిస్తూ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ పరిణామాల నేపథ్యంలో, పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని, దాడికి పాల్పడ్డారని శ్రీరాంపుర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఫిర్యాదు మేరకు బాల్క సుమన్‌తో పాటు మరికొందరిపై కేసు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగానే ఆయన్ను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా, న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు. ఈ ఘటనతో మంచిర్యాల జిల్లాలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. గొడవల కారణంగా క్యాతనపల్లి మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికను అధికారులు వాయిదా వేశారు.ం

# వడ్డీతో సహా తిరిగిస్తాం

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అరెస్టుపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది పూర్తిగా అక్రమ అరెస్ట్ అని, కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ అని ఆయన మండిపడ్డారు. మంచిర్యాల జిల్లాలోని క్యాతన్‌పల్లి మున్సిపాలిటీని అడ్డదారుల్లో కైవసం చేసుకోవాలన్న దుర్మార్గపు ఆలోచనతోనే కాంగ్రెస్ ఈ కుట్రకు తెరలేపిందని కేటీఆర్ తీవ్రంగా ఆరోపించారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం ఇంతటి దిగజారుడు రాజకీయాలకు పాల్పడటం సిగ్గుచేటని విమర్శించారు.ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు చేస్తున్న ఈ దుర్మార్గాలన్నింటికీ వడ్డీతో సహా చెల్లించుకోవాల్సి వస్తుందని కేటీఆర్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తుంచుకుంటే మంచిదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ స్పందిస్తూ... "క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్‌కు స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా సరే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి వివేక్ కలిసి దౌర్జన్యంగా దాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారు. ఈ కుట్రలో భాగంగానే సుమన్‌పై అక్రమ కేసులు బనాయించి, ఇవాళ దుర్మార్గంగా అరెస్ట్ చేయించారు. ప్రభుత్వ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా క్యాతన్‌పల్లి ప్రజలు సంపూర్ణ బంద్ పాటించి నిరసన తెలిపినా ఈ ప్రభుత్వానికి బుద్ధి రాలేదు" అని విమర్శించారు.

# సాంకేతిక పరివర్తనకు భారత్ నాంది

(మొదటి పేజి తరువాయి)

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని, అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు.

గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు.ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు.భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళుతున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# చెరువులో శవమై తేలిన నిందితుడు

(మొదటి పేజి తరువాయి)

ఈ దారుణ ఘటనకు పాల్పడిన కులవర్ధన్ (30) కురబలకోట మండలం కనసానిపల్లి చెరువులో మరణించి కనిపించడం తీవ్ర కలకలం రేపింది. నిందితుడిని మంగళవారం పోలీస్ వాహనంలో తరలిస్తుండగా తప్పించుకున్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టగా బుధవారం ఉదయం చెరువులో మృతదేహం లభ్యమైందని జిల్లా ఎస్పీ కె. ధీరజ్ మీడియాకు వెల్లడించారు. ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఇది ఆత్మహత్యగా భావిస్తున్నామని, నిందితుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని తెలిపారు.వివరాల్లోకి వెళితే, మదనపల్లె పట్టణానికి చెందిన చేనేత కార్మికుడి ఏడేళ్ల కుమార్తె సోమవారం అదృశ్యమైంది. రెండో తరగతి చదువుతున్న ఆ చిన్నారి, పాఠశాలకు సెలవు కావడంతో ఇంటి దగ్గర ఆడుకుంటూ కనిపించకుండా పోయింది. పనుల నుంచి తిరిగి వచ్చిన తల్లిదండ్రులు, కుమార్తె కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన



పోలీసులు, బాధితురాలి పొరుగింట్లో ఉండే కులవర్ధన్‌కు నేరచరిత్ర ఉండటంతో అతనిపై అనుమానం వ్యక్తం చేశారు. పోలీసులు అతని ఇంటికి వెళ్లగా లోపలి నుంచి గడియ పెట్టి ఉండటంతో, కిటికీలోంచి చూడగా నిద్రపోతూ కనిపించాడు.అయితే, బాలిక చివరిసారిగా కులవర్ధన్‌తోనే కనిపించిందని మృతురాలి తాత చెప్పడంతో పోలీసులు మరుసటి రోజు ఉదయం ఇంట్లోకి ప్రవేశించి చూడగా, నీళ్ల డ్రమ్ములో బాలిక మృతదేహం లభ్యమైంది. వెంటనే కులవర్ధన్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో తప్పించుకు పారిపోయాడు.ఈ దారుణ ఘటనపై స్థానికంగా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ స్థానికులు జాతీయ రహదారిపై బైఠాయించి గంటల తరబడి రాస్తారోకో నిర్వహించారు. డీఐజీ కోయ ప్రవీణ్ మాట్లాడుతూ, పోస్టుమార్టం నివేదిక ప్రకారం నిందితుడు బాలికపై అత్యాచారం చేసి, ఆ తర్వాత నీటి డ్రమ్ములో ముంచి అత్యంత కిరాతకంగా హత్య చేశాడని వెల్లడించారు. నిందితుడిపై గతంలో సెక్షన్ 324 కింద కేసు నమోదైందని, అది లోక్ అదాలత్‌లో రాజీ అయినట్లు పోలీసులు తెలిపారు. అతను తరచూ మద్యం తాగి అసభ్యంగా ప్రవర్తించేవాడని స్థానికులు చెబుతున్నారు. ఈ ఘటనపై మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిందితుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ధరణి దోపిడిపై ఉక్కుపాదం

(మొదటి పేజి తరువాయి)

మండిపడ్డారు. ధరణి పోర్టల్ లోని లొసుగులను ఆసరాగా చేసుకొని స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన సంఘటనపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించగా దిగ్భ్రాం÷-రతి కరమైన అనేక కొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. ఇది సాధారణ సాంకేతిక లోపం కాదని వ్యవస్థాగతంగా సృష్టించిన లోపాల ఫలితమని స్పష్టం చేశారు. సచివాలయంలోని తన కార్యాలయంలో ఉన్నతస్థాయి కమిటీతో బుధవారం మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆనాడు ధరణి పోర్టల్ సెక్యూరిటీ ఆడిట్ చేసిన సమయంలో గుర్తించిన లోపాలను సరిదిద్దకుండానే అంతా సవ్యంగానే ఉన్నట్లుగా నివేదిక ఇచ్చారని అలాగే మానవ ప్రమేయంతో తప్పులు చేసే విధంగా పోర్టల్ ను రూపొందించారని , భూముల లావాదేవీలకు సంబంధించి అనుమానాస్పదంగా ఉన్న భూముల సమాచారం లభించకుండా లాగిన్లు డిలిట్ చేశారని, అత్యంత రహస్యంగా ఉండవలసిన లాగిన్ వివరాలు లేకుండా పోయాయని ఉన్నత స్థాయి కమిటీ విచారణలో ప్రాథమికంగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా జరిగిన భూలావాదేవీల సమాచారం లభించకుండా చేశారని ,ఫోరెన్సిక్ ఆడిట్‌లో కోడ్ ఆడిట్ నిర్వహించలేదన్న విషయం బహిర్గతమైందని, ఈ నేపథ్యంలో తక్షణమే ధరణి పోర్టల్ పై కోడ్ ఆడిట్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ధరణి పోర్టల్ నిర్వహణా బాధ్యతను టెర్రాసిస్ అనే విదేశీ సంస్థకు అప్పగించడం వల్లే సమస్యలు ఎదురవుతున్నాయని గుర్తించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి సూచనల మేరకు ధరణి లోపాలను అడ్డుపెట్టుకొని ప్రభుత్వానికి రావలసిన స్టాంప్‌డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలను కొల్లగొట్టిన వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తా మని, తప్పుచేసినవారు ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ప్రభుత్వానికి రావలసిన ప్రతిపైసాను వసూలు చేస్తామన్నారు. దీనిపై ఉన్నత స్థాయి కమిటీ ఇచ్చిన నివేదికను పరిగణనలోకి తీసుకొని భవిష్యత్తులో అలాంటి పొరపాట్లు జరగకుండా ఏ చిన్న లోపానికి తావులేకుండా అధికారుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా ప్రజలకు ఫ్రెండ్లీగా ఉండేలా భూభారతి పోర్టల్ ను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజల భూముల విషయంలో ఎటువంటి రాజీ పడబోమని, ధరణి పేరుతో జరిగిన ప్రతి అక్రమాన్ని వెలికితీస్తామని, సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాల్లో నిర్వహించిన విధంగానే మిగిలిన జిల్లాల్లో ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహణకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి లోకేష్ కుమార్ , సిఎం ఆర్ వో మందా మకరంద్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐజీ రాజీవ్ గాంధీ హనుమంత్, ఉన్నత స్థాయి కమిటీ సభ్యులు స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ డిఐజి సుభాష్, ఎస్‌బి ఎస్‌పీ సింధు శర్మ, సైబర్‌క్రైమ్ డిఎస్పీ ఎ. సంపత్, హోంశాఖ సలహాదారు పి. శరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్యూర్ పాలన

(మొదటి పేజి తరువాయి)

కాలుష్య నియంత్రణ, రీసైక్లింగ్, స్థిరశక్తి ఉత్పత్తి పద్ధతులపై నిరంతరం పరిశోధనలను కొనసాగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను 2034 నాటికి నెట్‌జీరో నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పునరుద్ఘాటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా తాము కార్బన్ ఫుట్‌ప్రింట్ ఆడిట్ చేపట్టనున్న తొలి భారత నగరంగా హైదరాబాద్ నిలవబోతుందని తెలిపారు. వచ్చే ఐదేండ్లలో కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్)లో దాదాపు పరిశ్రమలు ఉండవని స్పష్టం చేశారు. స్వాతంత్ర్యం తర్వాత తొలి నాలుగు దశాబ్దాల్లో విద్యావ్యవస్థ, నీటిపారుదల రంగాలు ప్రాధాన్యతాంశాలుగా ఉన్నాయన్నారు. గ్రామీణ ప్రాథమిక పాఠశాలల నుంచి ఐఐటీ, ఐఐఎం, ఐఐఎస్సీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకున్నామని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీటికి భారీ ఆనకట్టలను నిర్మించి రైతుల పొలాలను నీటితో అనుసంధానించామని తెలిపారు.

**భారత్‌లో వేగంగా సేవారంగం విస్తరణ**

1991 నుంచి 2020 వరకు లిబరలైజేషన్, ప్రయివేటైజేషన్, గ్లోబలైజేషన్ సంస్కరణలతో భారత్ సేవా రంగంలో శక్తివంతమైన దేశంగా ఎదిగిందని సీఎం వివరించారు. టెలికాం, సాఫ్ట్‌వేర్ విప్లవంతో పట్టణ మౌలిక సదుపాయాల విస్తరణ సాధ్యమైందన్నారు. భారత నిపుణులు సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ కేంద్రాల్లో విజయాలను సాధించారని తెలిపారు. 1991 తర్వాత గ్లోబల్ సాఫ్ట్‌వేర్, టెక్ సంస్థలు తమ బ్యాక్ ఆఫీస్ కార్యకలాపాలకు భారత్‌ను ఎంచుకున్నాయన్నారు. అందుకే ప్రపంచంలో అత్యధిక గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మన దేశంలో ఉన్నాయన్నారు. 1990 నాటికి భారత్ ఆహార కొరత నుంచి ఆహార భద్రత సాధించిందని చెప్పారు. దీంతో ప్రజల జీవిత కాలం పెరిగిందని చెప్పారు. దేశంలోని ఇంజినీర్లు, వైద్యులు, శాస్త్రవేత్తలు ప్రపంచ వ్యాప్తంగా అత్యుత్తమంగా గుర్తింపు పొందే విధంగా అభివృద్ధి సాధించిందని వివరించారు.

**2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ**

రాష్ట్ర జీడీపీని 200 బిలియన్ డాలర్ల స్థాయి నుంచి 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడం లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. భవిష్యత్తు అభివృద్ధికి ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, విద్య, నైపుణ్యాలు, వనరులు, ఉపాధి ప్రధాన స్తంభాలుగా నిలుస్తాయన్నారు. రాష్ట్రాభివృద్ధికి రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా విభజించినట్టు సీఎం వివరించారు. హైదరాబాద్‌ను 160 కి.మీ. పొడవైన ఔటర్ రింగ్ రోడ్ పరిధిలో కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (క్యూర్)గా ప్రకటించగా, ఓఆర్ఆర్ 360 కి.మీ.ల రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) మధ్య ప్రాంతాన్ని ప్యూర్ జోన్‌గా రూపొందించి తయారీ రంగానికి నిర్దేశించినట్లు చెప్పారు. తయారీ రంగంలో చైనాకు ప్రత్యామ్నాయంగా తెలంగాణను నిలబెట్టడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**రాష్ట్రంలో రోజుకు 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగం**

రాష్ట్రంలో రోజుకు సగటున 16,610 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరుగుతోందని సీఎం తెలిపారు. గత ఏడాది గరిష్ట డిమాండ్ 17,162 మెగావాట్లు నమోదైందని, ఈ ఏడాది 19,000 మెగావాట్లను దాటుతుందని అన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంతో గరిష్ట డిమాండ్ 34,000 మెగావాట్లకు చేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తిలో సుమారు 24.8శాతం లేదా దాదాపు 25శాతం గ్రీన్ సోర్సుల నుంచే వస్తోందని తెలిపారు. 360 కిలోమీటర్ల పొడవు గల రీజినల్ రింగ్ రోడ్ నిర్మాణం కొనసాగుతోందని, రీజినల్ రింగ్ రైల్వే ప్రణాళికలు అమలులో ఉన్నాయని అన్నారు. డేటా సెంటర్లు, పరిశ్రమలు గ్రీన్ ఎనర్జీని కోరుకుంటున్నాయని తెలిపారు.

**దేశంలో క్లైమేట్ ఎమర్జెన్సీ**

వాతావరణ మార్పులు, కోవిడ్ ప్రభావాల ప్రస్తుత పరిస్థితుల రీత్యా దేశంలో క్లైమేట్ ఎమర్జెన్సీ కొనసాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అభివృద్ధి, పెట్టుబడులు, ఉపాధి కల్పన, ఉత్పత్తి, వినియోగం పెంపుదల కొనసాగుతూనే పర్యావరణ పరిరక్షణకు సమాన ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరముందని స్పష్టం చేశారు. తెలంగాణ మూడు జోన్లలో గ్రీన్ స్ట్రాటజీని అవలంబించిందని తెలిపారు. హైదరాబాద్ ప్రాంతంలో ఎలక్ట్రిక్ వాహనాలపై పన్నులు తొలగించడంతో దేశంలో అత్యధికంగా ఈవీ వాహనాల వాడకం పెరుగుతోందని అన్నారు. ఈవీ తయారీ సంస్థలతో చర్చలు కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రజా రవాణా వ్యవస్థను పర్యావరణ హితంగా మార్చేందుకు రెండు లక్షలకుపైగా ఆటో రిక్షాలను రిట్రోఫిట్ చేస్తున్నట్టు సీఎం తెలిపారు. 3,500 కంటే ఎక్కువ ఆర్టీసీ బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మారుస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ మెట్రోను ప్రస్తుత 71 కి.మీ. నుంచి 200 కి.మీ.పైగా విస్తరించే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. పరిశ్రమలను కోర్ అర్బన్ ప్రాంతం నుంచి పెరి అర్బన్ జోన్లకు తరలిస్తున్నామన్నారు. పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగంగా మూసీనది పునరుద్ధరణ, సరస్సులు, చెరువుల సంరక్షణ, వాటర్ గ్రిడ్, వనరుల నిర్వహణ ప్రణాళికలను వివరించారు. హైడ్రా రూపంలో పర్యావరణ రక్షణకు ప్రత్యేక పోలీసు దళాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## ఉర్సు-జాతర ప్రార్ధనలో పాల్గొన్న స్థానిక మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
హెచ్ఎంటి రోడ్ లోని ఫైజుద్దీన్ షా ఖాద్రి దర్గా వారి ఆహ్వానం మేరకు ఉర్సు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.అనంతరం దర్గా లో ముస్లిం సోదరులతో కలిసి ప్రార్ధన లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీ ప్రజలందరికీ రంజాన్ మాస ప్రారంభ దిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాజా భాయ్, మక్బుల్,షాకీర్, మహమ్మద్ చోటు, మల్లం శీను,తోకల శీను స్థానిక డివిజన్ నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ ఉపవాసాలను దృష్టిలో ఉంచుకొని మసీదులు, ఈద్గాల వద్ద అన్ని రకాల మౌళిక వసతులను ఏర్పాటుచేయాలి

### -బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ జోనల్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధ్యక్షతన రంజాన్ పవిత్ర మాస ఉపవాస దీక్షల ఏర్పాట్లపై అధికారులు,మత పెద్దలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ, రంజాన్ పవిత్ర మాసం శాంతి, సహనం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని,అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా, ప్రశాంతంగా పండుగను జరుపుకునేలా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. మసీదుల వద్ద పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సదుపాయం,వీధి దీపాల ఏర్పాటు, రహదారి శుభ్రత, చెత్త తరలింపు, వీధి కుక్కల బెడద వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ఉపవాస దీక్షలు చేసే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. అనంతరం మసీదుల వద్ద నెలకొని ఉన్న సమస్యలు, ఏర్పాట్లపై ఎమ్మెల్యే కి వినతి పత్రం అందజేశారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు శంకర్ సింగ్,శ్రీపాద రావు,లావణ్య, సాబేర్ అలీ,క్రిష్ణా రెడ్డి,ఎమ్మార్వోలు అశోక్, రాజేశ్వర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి,వాటర్ వర్క్స్ డీజీఎం రవి నాయక్,వికాస్, విద్యుత్ శాఖ ఏడీఈ శ్రీకాంత్, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది,మసీదు కమిటీ సభ్యులు, మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రావుల శేషగిరి కి ఆహ్వానం

### చత్రపతి శివాజీ సేవా సమితి కమిటీ మెంబర్స్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మహాదేవపురం అలాగే బాలయ్య నగర్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా బిజెపి నాయకులు గాజుల రామారం మాజీ కార్పొరేటర్ రావుల శేషగిరికి ఆహ్వాన పత్రిక అందజేసిన చత్రపతి శివాజీ సేవా సమితి కమిటీ మెంబర్స్ ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి,ఆకుల ప్రభాకర్ గుప్తా పాల్గొన్నారు.

## లక్కాకుల రమ్య,రవళిల శారి ఫంక్షన్

### హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ పట్టణంలో ఈడెన్ ప్లాజాలో సీనియర్ జర్నలిస్ట్ లక్కాకుల రమేష్ కుమార్ నూతన వస్త్ర అలంకరణ (శారీ ఫంక్షన్) కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాజీ మున్సిపల్ ఛైర్మన్ నరేందర్,చింటూ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలి





### ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు

**ప్రజావినికిడి,(వాజేడు):ఫిబ్రవరి 19,**
విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకోవాలని పెంచుకోవాలని వాజేడు మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని ఎనిమిది తొమ్మిది తరగతులు చదివే విద్యార్థులందరికీ ఆన్లైన్లో భౌతిక శాస్త్ర విభాగంలో టెస్ట్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వెంకటేశ్వరరావు హాజరై ఆన్లైన్ పరీక్షలో పాటించాల్సిన నియమాలను గురించి సూచించారు. విద్యార్థులు సైన్స్ పై మక్కువ పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాస్థాయిలో 23 న జరిగే టాలెంట్ టెస్ట్ లో వాజేడు మండలం పేరు నిలబెట్టాలని సూచించారు. శాస్త్రీయ దృక్పథంతో ముందుకెళ్లాలి హెచ్ఎం సోయం ఆనందరావుపాఠశాల విద్యార్థులు విద్యార్థి దశలోనే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ముందుకెళ్లాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అన్నారు. భవిష్యత్తు అంతా సైన్స్ పైనే ఆధారపడి ఉందని నూతన ఆవిష్కరణలు సృష్టించి మానవ జీవితాలను సౌకర్యవంతం చేయాలని అన్నారు. అనంతరం టాలెంట్ లో ప్రతిభ కనబరిచిన చిగురు మహేష్, జ్యోతి ,లోకేష్ లను మండల విద్యాశాఖ అధికారి తో కలిసి అభినందించారు కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ వాజేడు నాగారం కేజీబీవీ వాజేడు,ఆశ్రమ పాఠశాల పేరూరు, పెద్దగొల్లగూడెం ,జడ్.పి.హెచ్.ఎస్ ధర్మవరం పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ కేపీ దంపతులు..

# అసమాన సేవకులు..


### ఆత్మీయ మిత్రుడు కేపీ కుటుంబంతో దశాబ్దాల అనుబంధం..



**వాళ్ళు ఎప్పుడు సకల సంతోషాలతో ఉండాలి..**
**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**
**కేపి,శ్యామల దంపతులకు ఘన సత్కారం..**
**శుభాకాంక్షలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఒకరు జర్నలిస్టుగా.. మరొకరు వైద్య ఆరోగ్యశాఖ సేవకులుగా.. నిరంతరం ప్రజల్లో ఉండే సమాన సేవకులు జర్నలిస్ట్ కేపి, శ్యామల దంపతులనీ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సీనియర్ జర్నలిస్టు కేపీ,శ్యామల దంపతులను ఆయన ఘనంగా శాలువాతో సత్కరించారు. అనంతరం మాట్లాడుతూ, మొదటి నుంచి నా ఆత్మీయ మిత్రుడుగా కేపీ ఉన్నాడని,అతని కుటుంబంతో తనకు మూడు దశాబ్దాలుగా ఎంతో అనుబంధం ఉందని పేర్కొన్నారు. జర్నలిస్టుగా, సేవకుడుగా, కళాకారుడుగా బహుముఖ ప్రజ్ఞతో ముందుకు సాగుతున్న కేపి మరెన్నో విజయాలు అందుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు.కేపీ కుటుంబం ఎప్పుడు సకల సంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు వెల్లడించారు.కేపి, శ్యామల దంపతులను పూలమాలలతో, శాలువాతో సత్కరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ అగునూరు బస్వం, వైస్ చైర్మన్ అందేమోహన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, జర్నలిస్ట్ రాఘవేందర్ గౌడ్, కౌన్సిలర్లు బచ్చలి నరేష్,ముబారక్ అలీ ఖాన్, డిప్యూటీ సర్పంచ్ అశోక్,మాణిక్యం, సయ్యద్ ఖదీర్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.







# వెంకమ్మగూడలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

### పాల్గొన్న: ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**ప్రజావినికిడి,(నందిగామ):**
నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నాలుగవ రోజు భ్రమరాంబిక మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.
ఈ వేడుకలకు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.
ఆలయ పూజారులు వీరేశం,శివానందం కర్ణాకర్ మల్లికార్జున్ వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గ్రామ ప్రజల సంక్షేమం,శాంతి సౌభాగ్యాలు కలగాలని ప్రార్థించారు. మహాశివరాత్రి వేడుకలు గ్రామంలో భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయని తెలిపారు.
కార్యక్రమంలో వెంకమ్మగూడ సర్పంచ్ గొర్లపల్లి అశోక్,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడి పల్లి సర్పంచ్ హన్మంత్ రెడ్డి, మొదల్లగూడ సర్పంచ్



పెండ్యాల అరుణ రాజు,బీఆర్ఎస్ నాయకులు జంగిలి కుమార్,శ్రీశైలం,
వార్డు మెంబెర్స్ గుండాల శ్రీనివాస్ ఎర్రమోళ్ల జగన్ గుండాల రవి, గొరిగే వెంకటేష్, భగవాన్ రాజు,చేగు శ్రవణ్, కుమ్మరి సురేష్, భరత్ గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ప్రకృతి వ్యవసాయంపై బూర్గుల రైతు వేదికలో

# రైతులకు అవగాహన సదస్సు



**ప్రజావినికిడి,(షాద్ నగర్)** :రైతుల ఆర్థికాభివృద్ధి మరియు నేల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా బూర్గుల రైతు వేదికలో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ పథకం కింద గ్రామానికి చెందిన 125 మంది రైతులను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రకృతి వ్యవసాయం ప్రాముఖ్యత, అమలు విధానాలు,దాని ద్వారా కలిగే ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు.
రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గిస్తూ దేశీ ఆవు పేడ,మూత్రం, జీవామృతం, ఘనజీవామృతం, బీజామృతం వంటి సహజ వనరులతో సాగు చేయడం ద్వారా నేల సారాన్ని కాపాడుకోవచ్చని వివరించారు.ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతం పెరగడంతో పాటు నీటి వినియోగం తగ్గుతుందని, పంటల వ్యయం తగ్గి రైతుల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా పర్యావరణ కాలుష్యం తగ్గి, దీర్ఘకాలికంగా భూసారం నిలుస్తుందని, వినియోగదారులకు రసాయన అవశేషాలు లేని ఆరోగ్యకరమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు.సదస్సులో పాల్గొన్న రైతులకు పంటల నిర్వహణ, సహజ పురుగుల నియంత్రణ పద్ధతులు, ప్రభుత్వ సబ్సిడీలు,శిక్షణా కార్యక్రమాలపై కూడా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నిషాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాంబాబు,తేజ్ కుమార్,రిసోర్స్ పర్సన్స్ గ్రామ రైతులు పాల్గొన్నారు.




## పోరాడి సాధించుకున్న తెలంగాణలో పాలమూరు

# జిల్లాకు అడగడుగునా అన్యాయమే..

### ప్రొఫెసర్ హరగోపాల్..



**ప్రజావినికిడి,(షాద్ నగర్)**:నీళ్లు నిధులు నియామకాలకై పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పాలమూరు జిల్లాకు అడుగడుగునా అన్యాయం జరుగుతుందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు ముఖ్యంగా సాగు త్రాగునీటి విషయంలో పాలమూరు జిల్లాకు తీవ్ర ఆన్యాయమే జరుగుతుందని బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని పెన్షనర్ భవన్ లో ఏర్పాటు చేసిన లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణం ఎందుకు చేపట్టడం లేదు అనే సదస్సులో ఆయన ప్రసంగించారు పాలమూరు జిల్లా మీద నుండి కృష్ణానది ప్రవహిస్తున్న జిల్లాకు సాగునీరు త్రాగునీరు మాత్రం అందడం లేదనీ రాజకీయ నాయకులు ప్రతి ఎన్నికలలో కూడా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాష్ట్రం ఏర్పడ్డాక పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మిస్తామని చెప్పిన వాళ్లే కానీ ఇప్పటివరకు లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్లు నిర్మాణం చేపట్టలేదనీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మించాలని ఇప్పటివరకు ఎన్నో సార్లు పాలమూరు ఆధ్యయన వేదిక ఎన్నోసార్లు రకరకాల నిరసన కార్యక్రమాలు పాదయాత్రలు మంత్రులకు డిప్యూటీ సీఎంకు సైతం మెమోరండాలు అందజేయడం జరిగిందనీ అయినా ఆ రిజర్వాయర్ నిర్మాణం చేపట్టడం లేదనిగత ప్రభుత్వ హయాంలో కూడా డిజైన్లు మార్చారే తప్ప లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపట్టలేదనీ ఆ తర్వాత అధికారంలోకి వస్తె లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం చేపడతామని చెప్పిన కాంగ్రెస్ నేతలు కూడా ఇప్పటివరకు పనులు చేపట్టడం లేదనీ లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణం పై ప్రజలు గట్టిగా పోరాడితే తప్ప నీళ్ళ కరువు ఏర్పడే పరిస్థితి ఉందినీ ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం నుండి కాలువల ద్వారా నల్గొండకు నీళ్లు తరలించే ప్రయత్నం జరుగుతుందని దీనిపై ప్రజలు చైతన్యవంతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మిస్తే తప్ప వలసలు ఆగవని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్థిక శాస్త్రవేత్త డి.నరసింహారెడ్డి పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి పౌర హక్కుల సంఘం రాష్ట్ర సహకార దర్శి తిరుమలయ్య రవీంద్రనాథ్ అర్జునప్ప,టీజీ. శ్రీనివాస్ మందారం నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్కాకుల రమ్య, రవళిల శారి ఫంక్షన్..

**హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి..**

**మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్..**

**వైస్ చైర్మన్ అందేమోహన్..**

**పెద్ద ఎత్తున హాజరైన సీనియర్ జర్నలిస్టులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
బుధవారం రోజు షాద్ నగర్ పట్టణంలో ఈడెన్ ప్లాజాలో సీనియర్ జర్నలిస్ట్ లక్కాకుల రమేష్ కుమార్ నూతన వస్త్ర అలంకరణ (శారీ ఫంక్షన్) కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరై చిన్నారులను ఆశీర్వదించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి,షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వశీ,వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, సీనియర్ నేతలు కాశీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్, తిరుపతి రెడ్డి,బాసిరెడ్డి నరేందర్ రెడ్డి, కృష్ణా రెడ్డి,కొండ నాగేష్,రాయికల్ శ్రీనివాస్,సీనియర్ జర్నలిస్ట్ ఖాజా పాషా(కేపి),శివ కుమార్, రాఘవేందర్ గౌడ్, శరత్ కుమార్, ఖాదర్ ఘోరీ,భార్గవ్ కుమార్ రెడ్డి చంద్రశేఖర్, రాయికల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# వనస్థలిపురంలో దారుణ ఘటన

### విడాకులు తీసుకున్న భార్యను హత్య చేసిన దుండగుడు





హైదరాబాద్,**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**హైదరాబాద్ వనస్థలిపురం గ్రీన్ సిటీ కాలనీలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని సునీత (30)ను ఆమె మాజీ భర్త మహేష్ అత్యంత కిరాతకంగా హత్య చేయడం కలకలానికి గురిచేసింది. పోలీసులు కథనం ప్రకారం.. సునీత కొన్ని రోజుల క్రితమే మహేష్‌కు విడాకులు ఇచ్చి రెండో వివాహం చేసుకుంది. దీంతో మాజీ భర్త లేపేసేందుకు ప్లాన్ వేశాడు. దీంతో తాజాగా మహేష్ రెండు కత్తులు, పెట్రోల్ డబ్బాతో సునీత ఇంట్లోకి చొరబడ్డాడు. ముందుగా ఆమెతో వాగ్వాదానికి దిగాడు. అనంతరం కత్తులతో తీవ్రంగా గాయపరిచాడు. పూలకుండీతో తలపై బలంగా కొట్టి హత్య చేశాడు. సునీత రక్తపు మడుగులో పడిఉండగా, మహేష్ అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించినట్టు తెలుస్తోంది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు. పరారీలో ఉన్న మహేష్‌ను కొద్ది గంటల్లోనే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. విడాకులు తీసుకుని మరో వివాహం చేసుకోవడాన్ని సహించలేకపోయిన మహేష్ ఈ హత్యకు పాల్పడ్డాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

# రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం

**విద్య, ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యం**

**యుద్ధ ప్రాతిపదికన హాస్టల్ భవనాల మరమ్మతులు**

**సంక్షేమ వసతి గృహాలు, గురుకులాల్లో అధికారుల నిరంతర పరిశీలన**

**లక్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం**

**సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం జరగాలి**

**దేశంలో నే మోడల్ గా అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు**

**ప్రీ బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**




**హైదరాబాద్,ఫిబ్రవరి 18 ప్రజావినికిడి:** రాష్ట్ర ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని, ఈ రంగాల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎన్ని నిధులైన ఖర్చు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెనుకాడబోదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మైనారిటీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, రోడ్డు రవాణా, నీటిపారుదల శాఖ, సివిల్ సప్లయిస్, రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బ్జడెట్ సమావేశాలు జరిగాయి. సమావేశాల్లో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అజారుద్దీన్ లతో కలిసి డిప్యూటీ సీఎం ప్రీ బ్జడెట్ సమావేశాలు నిర్వహించారు. మంత్రి అజారుద్దీన్ తో కలిసి మైనార్టీ సంక్షేమ శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ఆలోచించి, నిబద్ధతతో ప్రాధాన్యతను గుర్తించి, ఆదాయం ఖర్చుపై దృష్టి సారించి బ్జడెట్ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. సంక్షేమ శాఖకు సంబంధించి వసతి గృహాలు, గురుకులాల బిల్లులు ఎంత తొందరగా పంపితే అంత తొందరగా క్లియర్ చేస్తామని, వసతి గృహాల భవనాల మరమ్మత్తులు వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని అన్ని వర్గాల విద్యార్థులు ఉమ్మడి కుటుంబం లా కలిసిపోవడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. విద్యార్థులు, టీచింగ్ స్టాఫ్ కు బయోమెట్రిక్ విధానం లేకపోతే వెంటనే అమలులోకి తీసుకురావాలని వాటిని కంట్రోల్ రూమ్ కు అనుసంధానం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. వసతి గృహాలు, రెసిడెన్షియల్ బిల్డింగ్ ల పైన సోలార్ పవర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ తో సమావేశమై ఏర్పాటు చేసుకోవాలని కరెంటు భారం లేకుండా చేసుకోవడమే కాదు, సోలార్ ద్వారా ఆదాయం సృష్టించుకోవచ్చని తెలిపారు. వసతి గృహాలు, సంక్షేమ హాస్టళ్లకు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం కొత్త మెనూ అమల్లోకి తీసుకు వచ్చాం, వసతి గృహాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం వి నేపథ్యంలో జిల్లా అధికారులు, రాష్ట్రస్థాయి అధికారులు వసతి గృహాలను సందర్శించి అన్ని విషయాలను పరిశీలించాలని వీలైతే ఒక రోజు రాత్రి అక్కడే బస చేయాలని గతంలోనే ఆదేశించాం, ఆ ప్రక్రియ ఎంత మేరకు కొనసాగుతుందో సెక్రటరీలు ఆయా జిల్లా కలెక్టర్ల ద్వారా పర్యవేక్షణ జరపాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి వసతి గృహాల అద్యలను క్లియర్ చేస్తున్నామని తెలిపారు. హాస్టల్ బిల్డింగుల మరమ్మతు బిల్లులు ఉంటే వెంటనే పంపాలని వెనువెంటనే క్లియర్ చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. వరి సాగు పెద్ద ఎత్తున చేయడం, బాయిల్డ్ రైస్ ను తమిళనాడు వంటి రాష్ట్రాలు కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం నేపథ్యంలో భవిష్యత్తులో రాష్ట్ర రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్న నేపథ్యంలో పంట మార్పిడికి అవకాశాలను పరిశీలించాలని నీటిపారుదల శాఖ సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సూచించారు. వరి స్థానంలో
పామ్ ఆయిల్, పప్పు ధాన్యాలు సాగు చేస్తూ, పంట నిలువల స్టోరీ ఈ సామర్థ్యాన్ని రాష్ట్రంలో పెంచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రభుత్వం బీసీ లకు బ్జడెట్ లో ప్రాధాన్యత కల్పిస్తుంది.. బీసీ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గ్రీన్ చానెల్ ద్వారా డైట్ / కాస్మొటిక్ ఛార్జీలు విద్యార్థులకు స్కాలర్ షిప్ లు విడుదల చేస్తుందనీ డిప్యూటీ సీఎం తెలిపారు. గత ప్రభుత్వం గురుకుల పాఠశాలలు అ÷-దదెలు సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉంచేదని ప్రజా పాలన ప్రభుత్వంలో ఎప్పటికప్పుడు గురుకుల పాఠశాలలు, బీసీ సంక్షేమ హాస్టల్ ప అ÷-దదెలు చెల్లిస్తుంది. ఈసారి బ్జడెట్ లో బీసీ లలో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చడానికి వారి ఆర్థిక వృద్ధి సాధించడానికి ప్రత్యేక పథకాలు ప్రారంభించాలని కోరడం జరిగిందనీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహా లక్ష్మి ద్వారా ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతంగా జరుగుతుంది. ప్రభుత్వం మహా లక్ష్మి నిధులు ఎప్పటికప్పుడు విడుదల చేస్తుంది. మహా లక్ష్మి కి ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో బస్సులు సంఖ్య కూడా గణనీయంగా పెంచడం జరుగుతుంది. త్వరలోనే ఆర్టీసీ లో ప్రయాణించే మహిళలకు మహా లక్ష్మి కార్డులను ప్రతి ఇంటింటా పండగల అందించడం జరుగుతుందనీ పోను ప్రభాకర్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు సివిల్స్, గ్రూప్స్ వంటి పోటీ పరీక్షల కోసం హైదరాబాద్ కు వచ్చి ఆర్థికంగా, ఇతరత్రా ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నియోజకవర్గ కేంద్రాల్లో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లు ప్రారంభించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం వివరించారు. దేశంలో, రాష్ట్రంలో అత్యుత్తమ ఉపాధ్యాయులను గుర్తించి హైదరాబాద్ నుంచి ఆ÷-లనైన్లో పాఠాలు బోధిస్తారని ఇది దేశంలోనే ఒక మోడల్ గా మారబోతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. లోయర్ ట్యాంక్ బండ్, కాచిగూడ కేంద్రంలో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్న విలువైన స్థలాల్లో భారీ బవంతులు నిర్మించి విద్యార్థులకు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు భవనాలు నిర్మించే ఆలోచనలు చేయాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ తెలిపారు. ప్రతి మూడు నెలలకు మిస్ చార్జీలు, అ÷-దదెలు క్లియర్ చేయడం అభినందనీయమని అడ్డూరి లక్ష్మణ్ తెలిపారు. ంక్షేమ వసతి గృహాలు, హాస్టల్లో మోడల్ కిచెన్లు ఏర్పాటు చేసే ఆలోచనను పరిశీలించాలని ఈ ప్రక్రియను దశలవారీగా ప్రారంభించాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు.
క్ష కోట్లకు పైగా నిధులతో రాష్ట్రంలో రహదారుల నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఊజీప, ఖీఖీఖీ, హైదరాబాద్- విజయవాడ, ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు, రావిర్యాల నుంచి శ్రీశైలం వరకు రహదారుల నిర్మాణం పనులు విదశలో ఉన్నాయన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు

**నగరంలో అర్హుల జాబితా తయారీ**

**అసంపూర్తి 2 బిహెచ్‌కె ఇళ్ల పూర్తి**

**బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



హైదరాబాద్,**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**: హైదరాబాద్ జిల్లాలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలోని తన ఛాంబర్ నందు రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక , రెండు పడకల గదుల ఇండ్లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదల ఇళ్ల మంజూరీలో పారదర్శకతగా వ్యవహరిస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు నిర్మించి అందించటమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఎల్ వన్ కింద 4800 మంది అర్హులైన ఇళ్ల స్థలాలు ఉన్న పేదలకు రెండు పడకల గదుల ఇల్లు నిర్మించుటకై నిధులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. అలాగే ఎల్ టు (ఒ2) కింద హైదరాబాద్ జిల్లాలో నాలుగు లక్షల ఇరవై రెండు వేలకు పైగా దరఖాస్తులు వివిధ నియోజకవర్గాల నుండి పేద ప్రజలు అందజేశారని మంత్రి వివరించారు. హైదరాబాద్ మహానగరంలో స్థలాలు సేకరించి జీ ప్లస్ 5-10 వరకు ఇందిరమ్మ ఇల్లు చేపట్టే ఆలోచనలో ప్రభుత్వం ఉందని మంత్రి వివరించారు.. పెండింగ్ లో ఉన్న 2 బిహెచ్‌కె ఇళ్ల పనులు పూర్తి చేసి అర్హులకు అందించాలని అధికారులకు సూచించారు.ఎక్కడెక్కడ ఖాళీలు ఉన్నాయి.. లబ్ధిదారులు ఎంత మంది తదితర వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో 2 బిహెచ్‌కె లబ్ధిదారులకు అందించమని ఇంకా పెండింగ్ పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మురికివాడల్లో ఇందిరమ్మ మోడల్ కాలనీలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి స్థలాల సేకరణ,అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలు పూర్తి, పూర్తయిన ఇండ్ల కేటాయింపు తదితర అంశాలపై శాసనసభ్యులతో కలిసి మంత్రులు సమీక్షించారు. తదుపరి హైదరాబాద్ జిల్లా పరిధిలోని నియోజకవర్గాల శాసనసభ్యుల అభిప్రాయాలను ఈ సందర్భంగా స్వీకరించి చేపట్టే అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, పిడి హౌసింగ్ అశోక్ చక్రవర్తి, ఆర్డీవోలు రామకృష్ణ, సాయిరాం హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---------------------

# రాజేంద్రనగర్ లక్ష్మిగూడలో చదరపు గజం రూ.51 వేలు

**హౌసింగ్ బోర్డు ఒపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన**

**హాట్ కేకుల్లా అమ్ముడైన 14 ప్లాట్లు**

**హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల ఆదాయం**



హైదరాబాద్,**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి:** : రాజేంద్రనగర్ మండలంలోని లక్ష్మిగూడలోని హౌసింగ్ బోర్డు ఓపెన్ ప్లాట్ల విక్రయానికి మంచి స్పందన లభించింది. ఇక్కడి 14 ప్లాట్లను బహిరంగ వేలం ద్వారా విక్రయించడానికి హౌసింగ్ బోర్డు ఈ నెల 2 వ తేదీన నోటిఫికేషన్ విడుదల చేశారు. కాగా బుధవారం నాడు నిర్వహించిన వేలం పాటలో 49 మంది కొనుగోలుదారులు పాల్గొనగా ప్లాట్లన్నీ హాట్ కేకుల్లా అమ్ముడు పోయాయి. ఈ భూముల చదరపు గజానికి రూ. 32 వేల ను కనీస ధరగా నిర్ధారించగా, వేలం పాటలో గరిష్టంగా చదరపు గజం రూ.51 వేలకు కొనుగోలు చేశారని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ విపి గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 14 ప్లాట్ల విక్రయాల ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.14.75 కోట్ల మేర ఆదాయం వచ్చిందని ఆయన వివరించారు. హోసింగ్ బోర్డు సౌత్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించిన ఈ భూముల విక్రయాల్లో అతి తక్కువగా చదరపు గజానికి రూ.36 వేల ధర పలకగా, సగటున చదరపు గజం భూమి రూ. 44,285 ధర పలికింది.

# టిటిడి కల్తీ నెయ్యిపై చర్చ

**గొడవలు చేయడం కాదు..ఆధారాలతో రండి**

**వైసిపి సభ్యులకు హోంమంత్రి అనిత సవాల్**

అమరావతి,**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై ఏపీ అసెంబ్లీలో తాము చర్చకు సిద్ధమని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. చర్చ కాకుండా రచ్చ చేయాలనుకుంటున్న వైసిపి సభ్యుల తీరుపై మండిపడ్డారు. చేసిన పాపాలు బయటపడకుండా చేస్తున్న రాద్దాంతంగా అభివర్ణిం చారు. ప్రజాహితం గురించి ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని సవాల్ చేశారు. ఆధారాలతో రావాలని వైసీపీ సభ్యులకు ఛాలెంజ్ చేశారు. టీటీడీ కల్తీ నెయ్యి విషయంపై చర్చకు సిద్ధమని మంగళవారం సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద అనిత మాట్లాడారు. టీటీడీ కల్తీ నెయ్యి వ్యవహారంపై సిట్ తమ ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో అసలు అది నెయ్యి కాదని.. రసాయనాల మిశ్రమమని చెప్పిందని తెలిపారు. గతంలో కూడా పింక్ డైమండ్ గురించి వైసీపీ సభ్యులు సభ సమయాన్ని వృథా చేశారని విమర్శించారు. అధికారుల విచారణలో పింక్ డైమండ్ అనేది లేదని తేలిందన్నారు. హెరిటేజ్ సంస్థ 34 సంవత్సరాలుగా ఉందని.. ఆ సంస్థ నుంచి దేవాలయాలకు నెయ్యి పంపిణీ చేయకూడదనే నిబంధనను తమ ప్రభుత్వం పెట్టిందని స్పష్టం చేశారు. వైసీపీ సభ్యులు సంబంధం లేని విషయాలని సభకు తీసుకువచ్చి రాద్దాంతం చేస్తే కుదరదని... ఆధారాలు ఉంటే రండి చర్చకు సిద్ధమని హోంమంత్రి అనిత సవాల్ విసిరారు. వైసీపీ నేతలకు దేవుడంటే లెక్క లేదని మండిపడ్డారు. టీటీడీ నెయ్యికి సంబంధించి సేకరణ లేని సంస్థకు జగన్ హయాంలో కాంట్రాక్ట్ ఇచ్చారని, ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని ఛాలెంజ్ చేశారు. ఎవరితోనైనా ఆడుకోండని.. కానీ వేంకటేశ్వరస్వామితో ఆటలాడొద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్‌లో రాసిన విషయాలని వైసీపీ సభ్యులు సభలో మాట్లాడుతున్నారని హోంమంత్రి అనిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షి పేపర్‌లో యాడ్‌ల కోసం రూ.600 కోట్ల ప్రభుత్వ ధనాన్నిదుర్వినియోగం చేశారని హోంమంత్రి అనిత ఆరోపించారు. వైసీపీ నేతల్లాగా తమకు దుర్బుద్ధి లేదని చెప్పుకొచ్చారు. వైసీపీ సభ్యులే కల్తీ లడ్డూ మీద వాయిదా తీర్మానం, ఇందాపూర్ డెయిరీ పైన వాయిదా తీర్మానం ఇచ్చారని ప్రస్తావించారు. మదనపల్లి చిన్నారి ఘటన విషయంలో నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అతను చేసింది తప్పని.. అందుకే ఆత్మహత్య చేసుకున్నాడని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

----------

# ప్రభుత్వ పాఠశాలలే భవిష్యత్‌కు బలమైన బాట

**విద్యార్థులకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేసిన డా. గుండె విజయరామరావు**





**ధర్మసాగర్/హనుమకొండ బ్యూరో ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**
ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మాజీ వైద్యుడు గుండె విజయరామరావు అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూడ ప్రభుత్వ పాఠశాలలు పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు ఆశాకిరణాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు అందించే బోధనతో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన అలవాటు చేసుకుంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించగలరని తెలిపారు. ప్రతి రోజు సైకిల్‌పై పాఠశాలకు వెళ్లడం వల్ల శారీరక దృఢత్వం పెరుగుతుందని, అది మానసిక చురుకుదనానికీ దోహదం చేస్తుందని చెప్పారు. వ్యాయామం చేసినట్లే కావడంతో ఆరోగ్యం మెరుగుపడటమే కాక చదువుపై మరింత దృష్టి కేంద్రీకరించగలరని వివరించారు. ఉన్నత స్థానాలకు చేరుకున్న మహనీయులను ఆదర్శంగా తీసుకుని జీవిత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులు విశ్వాసం పెంపొందించుకోవాలని, విద్యాభివృద్ధికి సమాజం చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల ప్రగతికి ఇటువంటి కార్యక్రమాలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ టంకశాల అశోక్, రిటైర్డ్ కేయూ ప్రొఫెసర్ వెంకటనారాయణ, డాక్టర్ శ్వేత, డాక్టర్ రాహుల్, డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సైకిళ్లు అందుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ కీలకం

**రీజినల్ రింగ్ రోడ్డు గేమ్ చేంజర్**

**రోడ్డు నెట్‌వర్క్‌పై ప్రత్యేక దృష్టి అవసరం**

**2026-27 వార్షిక బడ్జెట్ ప్రపోజల్స్ పై ఆరా**


**అధికారులతో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష**



**హైదరాబాద్,ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**
రాష్ట్ర అభివృద్ధిలో రోడ్లు భవనాలు శాఖ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నదని, స్పష్టమైన ప్రణాళికతో వార్షిక బ్జడెట్ ఎస్టిమేట్స్ ఉండాలని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది బడ్జెట్... పనుల పురోగతి..విడుదలైన నిధులపై కూలంకషంగా మంత్రి చర్చించారు. రీజినల్ రింగ్ రోడ్డు లాంటి గేమ్ చేంజర్ ప్రాజెక్టులపై ప్రధాన దృష్టి సారించాలన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో 2047 రైసింగ్ తెలంగాణ నినాదంలో రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి అత్యంత కీలకం కానుందన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్ర రోడ్ నెట్వర్క్ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టారు.. హ్యామ్ రోడ్ల నిర్మాణంతో రాష్ట్ర వ్యాప్తంగా అద్దం లాంటి రోడ్లు నిర్మించబోతున్నాం. ఇప్పటికే ఉన్న బాలారిష్టాలు దాటేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేశాం..అధికారులు కూడా మనసుపెట్టి పనిచేయాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధుల వాటాపై కన్ఫ్యూజన్ లేకుండా పారదర్శకంగా వ్యవహరించాలి.. హైదరాబాద్-విజయవాడ (ఎన్హెచ్ 65) 8లేన్ విస్తరణ పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయి. పనులు వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని మరోసారి కోరతా..
తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన రోడ్డు...ఇది పూర్తయితే హైదరాబాద్ నుండి విజయవాడ రెండున్నర గంటల్లో చేరుకోవచ్చు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కేంద్ర సహకారం అందించే ప్రాజెక్టుల్లో వేగం పెంచాలని కేంద్ర మంత్రులను కలుస్తానని కోమటిరెడ్డి తెలిపారు.

# పురపాలక ఎన్నికల్లో 61శాతం బీసీలుగెలుపు


**తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్**





హైదరాబాద్,**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**
రాష్ట్రంలో జరిగిన పురపాలక ఎన్నికల్లో బీసీలు మొత్తంగా 61శాతంనకు పైగా గెలవటం పట్ల బీసీ కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి, హర్షం వ్యక్తం చేశారు. ఈ మధ్య జరిగిన పంచాయితీ ఎన్నికల్లో జనరల్ స్థానాలలో కూడా బీసీ అభ్యర్థులు 52.75 శాతం గెలిచిన విషయం విదితమే. మున్సిపల్ ఎన్నికల్లో, మున్సిపల్ వార్డులలో బీసీలకు 28.22శాతం , మున్సిపల్ కార్పోరేషన్‌లలో మొత్తం వార్డులలో 35.25శాతం బీసీలకు కేటాయించినా జనరల్ స్థానాలలో కూడా బీసీలు గెలిచి, మొత్తం మీద 61శాతం గెలవటం బీసీ వర్గాల ప్రజలలో పెరిగిన చైతన్యానికి నిదర్శనం అని పేర్కొన్నారు. రాబోయే జెడ్‌పిటిసి, ఎంపిటిసి, జిహెచ్ఎంసి, కార్పొరేషన్ల ఎన్నికల్లో కూడా బీసీలు అత్యధికంగా గెలుస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఒాష్ట్రంలో జరిగిన సమగ్ర సర్వేలో బీసీల సంఖ్య 56.33శాతం అని తేలగా, రాష్ట్ర ప్రభుత్వం 42శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసినా అది ఇంకా కేంద్ర ప్రభుత్వంలో పెడ్డింగ్‌లో ఉండటం, కొందరు కోర్టు కెళ్లి ఈ రిజర్వేషన్ అమలు కాకుండా చేయడం సముచితం కాదు.
త పంచాయతీ ఎన్నికల్లో, ఇప్పుడు జరిగిన పురపాలక ఎన్నికల్లో బీసీలు గెలిచిన స్థానాలను దష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లకు అమలు చేయడానికి అనుమతినివ్వాలని, 9వ షెడ్యూల్‌లో పెట్టాలని, అదేవిధంగా కోర్టుల్లో కేసులు వేసిన వారు కూడా వారి కేసులను ఉపసంహరించి చట్టబద్ధంగా బీసీల రిజర్వేషన్లు సాకారమయ్యే మార్గం సుగమం చేయాలని బీసీ కమిషన్ కోరుకుంటుంది.

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

**ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి -ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సిఎం, డిప్యూటి సిఎం**







**విశాఖపట్నం,ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**
దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ..



తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

# గ్రామ, పట్టణాల అభివృద్ధి లక్ష్యం కావాలి !

**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

గ్రామాలు, పట్టణాల ఎన్నికలు పూర్తిక ఆవడంతో ఇక అభివృద్ధిపై దృష్టి పెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి సాగించే బాధ్యత సిఎం రేవంత్‌పై ఉంది. ఎన్నికల్లో ఎన్ని రాజకీయాలు చేసినా, అభివృద్ధి విషయంలో సమన్వయంతో అందరినీ కలుపుకుని పోవాల్సి ఉంటుంది. రానున్నది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగాల్సి ఉంది. మంచినీరు, పారిశుద్యం లాంటి సమస్యలు రాజ్యమేలుతున్నాయి. గ్రామస్థాయిలో అవినీతి విపరీతంగా ఉంది. పంచాయితీ వ్యవహారాలను, మున్సిపల్ వ్యవహారాలను పారదర్శకంగా సాగించాలి. పూర్తిస్థాయి కంప్యూటీకరణతో పనులను వేగంగా జరిగేలా చూడాలి. ఎందుకంటే అవినీతిరహిత, పారదర్శక పాలన అన్నది గ్రామాల నుంచే ప్రారంభం కావాలి. మున్సిపాలిటీల్లో కూడా పారదర్శక విధానాలకు పెద్దపీట వేయాలి. మంచినీరు, పారిశుధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిధుల విడుదలలో కూడా రాజకీయాలు లేకుండా చూడాలి. గ్రామాభివృద్ధిలో సర్పంచ్ ల పాత్ర అత్యంత కీలకం. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లకు, మున్సిపల్ ఛైర్మన్లకు పాలనా పరమైన అవగాహన కల్పించాలి. ఇప్పటికే పంచాయతీల సర్పంచ్‌లకు విడతల వారీగా శిక్షణ అందిస్తున్నారు. మున్సిపల్ ఛైర్మన్లకు, వైఎస్ ఛైర్మన్లకు కూడా శిక్షణ అందించాలని సిఎం నిర్ణయించారు. అందువల్ల



పాలనా పరంగా ప్రజలకు సేవ చేసేలా శిక్షణ ఇవ్వాలి. చేయిచాపే విధానాలకు స్వస్తిపలకాలి. ఈ విషయంలో వారికి కఠినమైన ఆదేశాలు ఇవ్వాలి. పంచాయతీరాజ్ చట్టం, గ్రామాభివృద్ధి కార్యక్రమాల అమలు విధానం, ఆర్థిక నిర్వహణ, సామాజిక బాధ్యతలు, పారదర్శక పాలన అంశాలపై సవివరంగా మార్గనిర్దేశం చేస్తున్నారు. సర్పంచ్‌లు గ్రామంలో జరుగుతున్న ప్రతీ అభివృద్ధి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఇకపోతే కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గాలకు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ఇచ్చిన హామీలను నెరవేర్చడం సవాల్‌గా మారనుంది. పట్టణాల్లో ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా మారింది. పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు కంపుకొడుతున్నాయి. అనేక వార్డుల్లో తాగునీటి సమస్యల నెలకొన్నది. విలీన గ్రామాలు, శివారు పల్లెల్లో కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయి. మున్సిపాలిటీల్లో పాలన గాడి తప్పింది. మౌలిక సదుపాయాలను కల్పించడంలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమైంది. మరోపక్క పట్టణాలో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. అనుమతులు లేకుండా నిర్మాణాలను చేపడుతున్నా, పట్టణ ప్రణాళికశాఖ అడ్డుకోలేకపోతున్నది. పట్టణంలో అభివృద్ధి పనులకు నిధులు మంజూరైనా, పనులు ప్రారంభంకాక పోవటంతో అభివృద్ధికి నోచుకోవడంలేదు. మరోపక్క పారిశుద్ధ్య నిర్వహణ పనులు సక్రమంగా చేపట్టడం లేదు. ఇన్ని సమస్యలు, సవాళ్ల మధ్య కొత్త పాలకవర్గం బోధన్ మున్సిపాలిటీలో పాలనా పగ్గాలు చేపట్టింది. వీధి కుక్కల బెడద గ్రామాలు మొదలు, పట్టణ్నాల వరకు ఉంది. కోతుల సమస్య అత్యంత దారుణంగా ఉంది. వీటి నివారణకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. లేకుంటే ఇదో పెద్ద సమస్యలగా పరిణమించడం ఖాయం. దోమలు విజృంభిస్తున్నాయి. దీనికితోడు అంటువ్యాధుల బెడద ఉంది. మిషన్ భగీరథ పేరుతో ఊదరగొట్టినా పాత మంచినీటి పథకాలకే కొత్తగా పేరు పెట్టారు. ఎక్కడా సక్రమంగా మంచినీటి వ్యవస్థ లేకుండా పోయింది. తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో పలు పట్టణాల్లో కొత్తగా వెలసిన శివారు కాలనీలకు తాగునీరు అందడంలేదు. తరచుగా తాగునీటి పైప్‌లైన్లు పగిలిపోతున్నాయి. తాగునీటి లీకేజీలను అరికట్టడం మున్సిపాలిటీలకి సమస్యగా మారింది. ఈ దశలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 'అమృత్ 2.0' పథకం కింద పనులు చేపట్టి త్వరితగతిన పూర్తిచేయాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఈ పనులు నత్తనడకన జరుగుతున్నాయి. వచ్చే వేసవినాటికి తాగునీటి పైప్‌లైన్ల ఏర్పాటు పూర్తిచేయాల్సిన బాధ్యత కొత్త పాలకవర్గంపై ఉంది. పెద్ద గ్రామాలను మున్సిపాలిటీలుగా మార్చారు. పలు శివారు గ్రామాలను కలిపేసారు. మున్సిపాలిటీలో పదేండ్ల క్రితం చుట్టుపక్కల ఉన్న గ్రామాలు విలీనమయ్యాయి. అక్కడి ప్రజలపై పన్నుల భారం పెరిగిందే తప్ప, అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టడంలేదు. ముఖ్యంగా పట్టణ శివారుల్లోని కాలనీలు కనీసం రోడ్లు, డ్రైనేజీలకు నోచుకోవడం లేదు. శ్మశాన వాటికల సమస్య తీవ్రంగా ఉంది. పట్టణాల్లో కొన్నిచోట్ల దాతల సహకారంతో పునర్నిర్మించినా వందలవేల సంఖ్యలో శ్మశాన వాటికలు అధ్వాన్నంగా ఉన్నాయి. ఇకపోతే ఇంటింటికీ చెత్త సేకరణ రోజు విడిచి రోజు జరుగుతున్నప్పటికీ, ఈ సేకరణ సక్రమంగా జరగడంలేదు. పారిశుధ్య కార్మికుల కొరత, సరిపడా చెత్త వాహనాలు లేకపోవడం ఇందుకు కారణం. పెద్ద రోడ్లను శుభ్రపరిచే స్వీపింగ్ మెషిన్లను రంగంలోకి దింపాల్సి ఉంది. ఓపెన్ డ్రెయినేజీల కారణంగా అనేక పట్టణాల్లోని వార్డుల్లో దుర్గంధం వ్యాపిస్తున్నది. నీటి సరఫరా వ్యవస్థ సక్రమంగా లేదు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు సరైన నిర్వహణలేక తరచూ లీకేజీలు అవుతున్నాయి. వార్డుల్లో పందులు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నా పట్టించుకునే నాథుడేలేదు. దోమల బెడద తీవ్రంగా ఉంది. ఫాగింగ్ జాడనే లేదు. ఈ సమస్యలన్నీ ఇప్పటికిప్పుడు వచ్చినవి కావు. ఏళ్లుగా రాజ్యమేలుతున్నాయి. సరైన పద్ధతిలో పరిష్కారం చేయలేదు. వీటిని పరిశీలించి పరిష్కరించడం ద్వారా సిఎం రేవంత్ రెడ్డి మేలైన పాలనకు బాటలు వేయాలి.

# దేశ వ్యతిరేక శక్తులతో రాహుల్ మిలాఖత్

**తరచూ వారితో సమావేశం అవుతున్నారు**

**విదేశీ పర్యటనల్లో ఇదే జరుగుతోంది**

**కేంద్రమంత్రి కిరణ్ రిజజు సంచలన వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ,**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత , లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ పై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు తీవ్ర ఆరోపణలు చేశారు. రాహుల్‌గాంధీకి భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. విదేశీ పర్యటనల సమయంలో విపక్షనేత వేర్పాటువాదులు, మావోయిస్టులు, అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడిదారుడు జార్జిసోరస్ లాంటి వ్యక్తులతో సమావేశమవు తున్నారని అన్నారు. దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలిపే ఆయన జాతీయ భద్రతకు చాలా ప్రమాదక రమని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా




సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజిజు ఈ వ్యాఖ్యలు చేశారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాస తీర్మానానికి ప్రతిపక్షాలు సిద్ధమవడంపై కూడా రిజిజు మాట్లాడారు. ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ నేతలు, ముఖ్యంగా రాహుల్‌గాంధీ వారి వ్యాఖ్యలతో చర్చలకు అంతరాయం కలిగిస్తారని అన్నారు. దేశ చరిత్రలో ఎప్పుడూ ఆయనలాంటి ప్రతిపక్ష నేతను చూడలేదని రిజిజు విమర్శించారు. పార్లమెంట్ సమావేశాలు జరగనీయకూడదనే ఉద్దేశంతో కాగితాలు విసిరేయడం, నినాదాలు చేస్తూ వాకౌట్ చేయడం వంటి చిన్న పిల్లల చర్యలు చేస్తుంటారని అసహనం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ ఇలా సభకు అంతరాయం కలిగించడంవల్ల ప్రజల సమస్యల గురించి మాట్లాడాలనుకునే వారికి అవకాశం దక్కట్లేదని చెప్పారు. అమెరికా ప్రభుత్వానికి భారత్ తలొగ్గిందని, జాతీయ ప్రయోజనాలతో రాజీ పడుతోందని ఇటీవల లోక్‌సభలో రాహుల్ ఆరోపించారు. అయితే రాహుల్ తన వ్యాఖ్యలతో దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నారని బీజేపీ పార్లమెంట్ సభ్యుడు నిషికాంత్ దూబే విమర్శించారు. ఫిబ్రవరి 12న లోక్‌సభలో రాహుల్‌కు వ్యతిరేకంగా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాహుల్ పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరారు. ఈ నేపథ్యంలో రాహుల్‌పై కిరణ్ రిజిజు తాజా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

# యూట్యూబ్ వీడియో ప్లాట్‌ఫామ్‌లో సాంకేతిక సమస్య

**పలుదేశాల్లో వీడియో ప్లేకు అంతరాయం**

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**



ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూట్యూబ్ సేవల్లో అంతరాయం నెలకొంది. మంగళవారం రాత్రి నుంచి ప్రపంచవ్యాప్తంగా యూట్యూబ్ సేవలు నిలిచిపోయాయి. మొబైల్, కంప్యూటర్లలో యూట్యూబ్ ఓపెన్ చేస్తుంటే ఎర్రర్ అని చూపిస్తోంది. కొంతమందికి యూట్యూబ్ వీడియోలు లోడ్ కావడం లేదు. దీంతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. అమెరికాలోనే మూడు లక్షలకు పైగా యూజర్లు డౌన్ డిటెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అవుట్‌టేజ్ ట్రాకింగ్ సైట్ డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఈ సమస్య మంగళవారం రాత్రి 8 గంటలకు అమెరికాలో మొదలైంది. తమ వెబ్‌సైట్‌కు అమెరికాలో 3,20,000 కంటే ఎక్కువ మంది ఫిర్యాదు చేశారు. ఇండియా నుంచి కూడా 18 వేలకు పైగా ఫిర్యాదులు వచ్చాయి. వీడియోలు ప్లే కావడం లేదని, సెర్చ్ రిజల్ట్ కనిపించడం లేదని తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. యూట్యూబ్ సాంకేతిక సమస్యలపై ఆ సంస్థ యాజమాన్యం స్పందించింది. స్ట్రీమింగ్‌లో సమస్యలు ఎదురవుతున్నట్లు తమకు ఫిర్యాదులు అందాయని తెలిపింది. సమస్కయ పరిష్కారం కోసం పనిచేస్తున్నామని పేర్కొంది.

# కొలంబోకు సొంత దుడ్లతోనే వెళ్లా

**వైకాపా ఆరోపణలను తిప్పికొట్టిన లోకేశ్**

అమరావతి**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి** ఇటీవల కొలంబోలో జరిగిన భారత్-పాక్ మ్యాచ్‌కు తన సొంత ఖర్చుతో వెళ్లానని ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ప్రభుత్వ ధనం ఖర్చు చేసి వెళ్లినట్లు వైకాపా సొంత మీడియాలో జరిగిన ప్రచారాన్ని ఆయన ఖండించారు. తనకు అంతటి దుస్థితి పట్టలేదన్నారు. ఇది పూర్తిగా తన వ్యక్తిగతమన్నారు. ఈ మేరకు 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఫ్లైట్ టికెట్టూ నాదే! మ్యాచ్ టికెట్టూ నాదే! నా దుడ్లతో నేను మ్యాచ్ చూస్తిని.. నీ దుడ్లు ఏమైనా ఖర్చు చేస్తినా జగన్? అని లోకేశ్ తనదైన శైలిలో పేర్కొన్నారు. శాసన మండలిలో వైకాపా పక్ష నేత బొత్స సత్యనారాయణ ఆ పార్టీ సభ్యులపై పట్టు కోల్పోయారని నారా లోకేశ్ అన్నారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ నిర్వహించారు. ఒకే పార్టీ నుంచి ఇద్దరు ఎమ్మెల్సీలు పరస్పర విరుద్ధంగా రెండు వాయిదా తీర్మానాలు ఇచ్చారని చెప్పారు. ఒకరు కల్తీ లడ్డూపై.. మరొకరు ఇందాపూర్ డెయిరీపై చర్చ కోరుతున్నారన్నారు. వారి కొట్లాటలో ఎవరు పైచేయి సాధిస్తారోనని తమకు ఆసక్తిగా ఉందని చెప్పారు. సభలో తమ స్ట్రాటజీ ఏంటో చూస్తారుగా అని లోకేశ్ వ్యాఖ్యానించారు.

# ఇద్దరు మావోల లొంగుబాటు

**పునరావాసం కల్పిస్తామన్న అల్లూరి జిల్లా ఎస్పీ**

పాడేరు,**ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

ఛత్తీస్‌గఢ్‌లోని మాడేరియా డివిజన్ కమిటీకి చెందిన ఇద్దరు మావోయిస్టులు ఆంధ్ర పోలీసుల ఎదుట లొంగిపోయారు. బుధవారం అల్లూరి జిల్లా ఎస్పీ అమితి బర్దార్ ఎదుట వీరు స్వచ్ఛందంగా లొంగిపోయారు. అనంతరం జిల్లా ఎస్పీ బర్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ, పునరావాస పథకాలను పూర్తిగా వినియోగించుకుని గౌరవప్రదమైన, శాంతియుత జీవితం గడపాలని లొంగిపోయిన మావోయిస్టులకు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వ ప్రాయోజిత శిక్షణ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని వారికి సూచించారు. అలాగే ఇతర మావోయిస్టులు సైతం సమీప పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛందంగా లొంగిపోవాలన్నారు. అలా కాకుంటే కుటుంబ సభ్యుల ద్వారా.. నేరుగా సీనియర్ పోలీస్ అధికారులను సంప్రదించాలని మావోయిస్టులకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఇద్దరు మావోయిస్టుల్లో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారని తెలిపారు. కడితే హిడిం అలియాస్ అంజు అలియాస్ కరుణ- డివిజనల్ ఏరియా కమిటీ మెంటర్ , బద్చే భీమా అలియాస్ మనీష్ ఏరియా కమిటీ మెంటర్ గా పని చేశారని ఎస్పీ వివరించారు. వీరిద్దరు పలు నేరాలలో నిందితులను పోలీసులు ఈ సందర్భంగా చెప్పారు. మరో వైపు తాము లొంగిపోవడానికి గల కారణాలను ఈ ఇద్దరు మావోయిస్టులు వివరించారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలీసుల ఆపరేషన్లు తీవ్రతరం చేశారని చెప్పారు. కొత్త పోలీసు శిబిరాల ఏర్పాటు చేయడం వల్ల మావోయిస్టుల కదలికలు పరిమితం అయ్యాయని వివరించారు. నేపథ్యంలో ప్రాణ భయం ఏర్పడిందని వివరించారు. మావోయిస్టుల పట్ల ప్రజల మద్దతు తగ్గిపోవడం కూడా ఒక కారణమన్నారు. అలాగే సిద్దాంతాలపై విశ్వాసం కోల్పోయినట్లు చెప్పారు. నిరంతర లొంగుబాట్ల కారణంగా పార్టీ సిద్ధాంతాలపై నిరాశ పెరిగిందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో జరిగిన వరుస ఎన్‌కౌంటర్లలో పలువురు సీనియర్ మావోయిస్టు నేతలు మరణించడంతో తమ కార్యకలాపాల తీవ్రంగా బలహీనపడ్డాయని చెప్పారు. ప్రభుత్వ పునరావాస విధానాలు, ఉపాధి అవకాశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఏపీ ప్రభుత్వం అందిస్తున్న ఆకర్షణీయమైన లొంగుబాటు ప్రయోజనాలు - ఆర్థిక సహాయం, భూమి, ఉద్యోగాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కలగడంతో తీవ్రవాదాన్ని విడిచి జన జీవన స్రవంతిలోకి తిరిగి వచ్చామన్నారు.

# యాదగిరిగుట్టలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**స్వస్తివాచనంతో ఉత్సవాలకు శ్రీకారం**

**యాదగిరిగుట్ట,ఫిబ్రవరి 18 (గుడివాడ మెయిల్):** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ప్రధాన ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మూలవర్యుల అనుమతితో నిజాభిషేకం, విశ్వక్సేనారాధన, జలపూజ, పుట్టమట్టిలో నవధాన్యాలు నాటడంతోపాటు స్వస్తివాచనం వంటి వైదృశ్య కార్యక్రమాలతో బుధవారం బ్రహ్మోత్సవాలకు ఆలయ అర్చకులు, అధికారులు శ్రీకారం చుట్టారు. ఉదయం 10 గంటలకు స్వస్తివాచన ఘట్టాన్ని ప్రారంభించారు. సకల దేవకోటిని ఉత్సవాలకు విచ్చేసి సర్వలోకాలకు క్షేమాన్ని కలిగించమని వేడుకునే కార్యక్రమం పాంచరాత్రాగమ శాస్త్ర ప్రకారం జరిపారు. తొలి పూజల్లో కలెక్టర్ హనుమంతరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త భాస్కరాయణి నరసింహమూర్తి, ఈవో భవాని శంకర్, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాండూరి వెంకటాచార్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం



నుంచి ఈ నెల 28 వ తేదీ వరకు జరుగనున్నాయి. 24న స్వామివారి ఎదుర్కోలు, 25న తిరుకల్యాణం, 28న అష్టోత్తర శతఘటాభిషేకం నిర్వహించి ఉత్సవాలకు ముగింపు పలుకనున్నారు. ఉత్సవాల సందర్భంగా నిత్యకల్యాణం, బ్రహ్మోత్సవం, సుదర్శన నారసింహ హోమం, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చనలను అధికారు రద్దు చేశారు.

బ్రహ్మోత్సవాల వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం 18 న స్వస్తి వాచనం, విష్వక్సేన ఆరాధన, సాయంత్రం మత్స్యగ్రహణం, అంకురార్పణ ఉంటుంది. 19న ఉదయం 11 గంటలకు ధ్వజారోహణం, సాయంత్రం భేరి పూజ చేపడతారు. ఫిబ్రవరి 20 న ఉదయం మత్సావతార అలంకారం, సాయంత్రం శేష వాహన సేవ వేదపారాయణములు. రాత్రి 7 గంటలకు శేష వాహన సేవ, 21 న ఉదయం వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి హంసవాహన సేవ,22 న శ్రీ కృష్ణాలంకార సేవ, రాత్రి పొన్న వాహనసేవ చేపడతారు.

23 న ఉదయం గోవర్ధన గిరి ధారి, సాయంత్రం సింహ వాహన సేవ ఉంటుంది. 24న జగన్మోహినీ అలంకార సేవ, అశ్వ వాహనం పై రాత్రి ఎదుర్కోలు వేడుక చేస్తారు. 25న రాత్రి స్వామివారి తిరుకల్యాణ మహోత్సవం, 26న రాత్రి 8 గంటలకు దివ్యవిమాన రథోత్సవం,27 న స్వామి వారి చక్రతీర్థ స్నానం.

ఫిబ్రవరి 28 న గర్భాలయంలోని మూలవరులకు నిర్వహించే సహస్ర ఘటాభిషేకంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి అవుతాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో కోర్టులకు బాంబు బెదిరింపులు

**రంగంలోకి దగిన బాంబ్ స్క్వాడ్ బృందాలు**

**హైదరాబాద్/అమరావతి,ఫిబ్రవరి 18 ప్రజావినికిడి**

తెలుగు రాష్ట్రాల్లోని పలు కోర్టులకు బుధవారం బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి, కరీంనగర్, రాజమహేంద్రవరం, అనంతపురం కోర్టులకు ఈ బెదిరింపులు వచ్చాయి. దాంతో ఆయా కోర్టుల్లో బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం కోర్టుకు ఉదయం బాంబు బెదిరింపు కాల్ వచ్చింది. దీంతో కోర్టు సిబ్బంది త్రీ టౌన్ పోలీసులకు సమాచారం అందించారు. దాంతో కోర్టు ప్రాంగణంలో బాంబు, డాగ్ స్క్వాడ్‌లతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ బాంబు కాల్ రావడంతో.. న్యాయవాదులు, కక్షిదారులను కోర్టు ప్రాంగణం నుంచి పోలీసులు బయటకు



పంపేశారు. అలాగే ఈ కాల్ ఎక్కడి నుంచి వచ్చిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు కోర్టులో ఎక్కడా బాంబు ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో ఈ ఫోన్ కాల్ ఆకతాయి చేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. మరోవైపు అనంతపురం కోర్టుకూ ఇదే తరహ ఫోన్ కాల్ వచ్చింది. ఇక తెలంగాణలో పలు కోర్టులకు ఈ-మెయిల్స్ ద్వారా బాంబు బెదిరింపులు అందాయి. ఆ జాబితాలో నాంపల్లి కోర్టు సైతం ఉంది. మధ్యాహ్నం 12.05 గంటలకు కోర్టుల్లో బాంబు పేలుతుందంటూ ఈ మెయిల్‌లో అగంతకులు పేర్కొన్నారు. దాంతో కోర్టులోని సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులను బయటకు పంపి పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. అలాగే కరీంనగర్ కోర్టులో సైతం తనిఖీలు కొనసాగుతున్నాయి. గతంలో సైతం ఇదే తరహాలో కోర్టులకు బాంబు బెదిరింపులు వచ్చాయి. అయితే మళ్లీ అలాగే బాంబు బెదిరింపులు రావడంతో పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. దాంతో కోర్టుల్లో బాంబు, డాగ్ స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు ఇంకా కొనసాగుతున్నాయి.

# టాప్ 10లోకి ఇషాన్ కిషన్




## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్ విడుదల

టీమ్ఇండియా యంగ్ బ్యాటర్ ఇషాన్ కిషన్ టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ 10లోకి దూసుకొచ్చాడు. టీ20 వరల్డ్‌కప్‌లో సంచలన ప్రదర్శనతో అదరగొడుతున్న ఇషాన్, తాజాగా ఐసీసీ విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఏకంగా 17 స్థానాలు మెరుగుపర్చుకున్నాడు. దీంతో ప్రస్తుతం 732 రేటింగ్స్‌తో ఇషాన్ ఎనిమిదో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక అభిషేక్ శర్మ తన అగ్రస్థానాన్ని పదిలంగా ఉంచుకున్నాడు. ఇక యువ ఆటగాడు తిలక్ వర్మ ఒక స్థానం మెరుగుపర్చుకొని నాలుగో ప్లేస్‌కు ఎగబాకాడు. టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్లేస్‌లో ఎలాంటి మార్పు లేదు. అతడు 747 రేటింగ్స్‌తో ఆరో స్థానంలో కొనసాగుతున్నాడు. దీంతో టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ 10లో నలుగురు భారత బ్యాటర్లు ఉన్నారు. మరోవైపు ఇటీవల ఆస్ట్రేలియాపై సెంచరీ బాదిన శ్రీలంక స్టార్ బ్యాటర్ పాథుమ్ నిస్సంక మూడు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంక్‌కు చేరుకున్నాడు. మరోవైపు భారత యువ సెన్సేషన్ అభిషేక్ శర్మ తన నంబర్ 1 స్థానాన్ని పదిలం చేసుకున్నారు. గత కొన్ని ఇన్నింగ్స్‌ల్లో ఆశించిన స్థాయిలో రాణించకపోయినా.. తన వద్ద ఉన్న 891 రేటింగ్ పాయింట్లతో ప్రపంచ అత్యుత్తమ టీ20 బ్యాటర్‌గా అభిషేక్ శర్మ కొనసాగుతున్నాడు. ఇక టీ20 స్పెషలిస్ట్, భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన నిలకడైన ప్రదర్శనతో 6వ స్థానంలో స్థిరంగా ఉండగా.. యువ ఆటగాడు తిలక్ వర్మ ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని 4వ ర్యాంకుకు చేరుకున్నాడు. టాప్-10లో నలుగురు భారత బ్యాటర్లు ఉండటం టీమిండియా బ్యాటింగ్ బలానికి నిదర్శనం. తాజా ర్యాంకింగ్స్‌లో ఇతర దేశాల ఆటగాళ్లలో కూడా భారీ మార్పులు కనిపించాయి. ఇంగ్లండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్ రెండో స్థానంలో కొనసాగుతుండగా.. టీ20 ప్రపంచకప్‌లో సెంచరీతో అదరగొట్టిన శ్రీలంక బ్యాటర్ పాతుమ్ నిస్సంకా మూడు స్థానాలు మెరుగుపరుచుకుని మూడో ర్యాంకును కైవసం చేసుకున్నాడు. పాకిస్థాన్ ఆటగాడు సాహిబ్‌జాదా ఫర్హాన్ 5వ స్థానంలో, ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ 7వ స్థానంలో నిలిచాడు. ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ ట్రావిస్ హెడ్ మాత్రం 10వ స్థానానికి పడిపోయాడు. ఈ ర్యాంకింగ్స్ విశ్లేషిస్తే.. భారత క్రికెట్‌లో యువ ఆటగాళ్ల హవా స్పష్టంగా కనిపిస్తోంది. సీనియర్ల గైర్హాజరీలో కూడా అభిషేక్, తిలక్, ఇషాన్ వంటి యువకులు ప్రపంచ స్థాయి ర్యాంకుల్లో అగ్రస్థానంలో ఉండటం గమనార్హం. ముఖ్యంగా ఇషాన్ కిషన్ కనబరుస్తున్న దూకుడు రాబోయే మ్యాచ్‌ల్లో ఆయనను మరిన్ని మెరుగైన స్థానాలకు తీసుకెళ్లే అవకాశం ఉంది. ప్రపంచకప్ కీలక దశకు చేరుకుంటున్న తరుణంలో భారత బ్యాటర్లు ఇలాంటి ఫామ్‌లో ఉండటం జట్టుకు పెద్ద సానుకూలాంశం. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో టాప్-10 బ్యాటర్లు 1. అభిషేక్ శర్మ2. ఫిల్ సాల్ట్3. పాతుమ్ నిస్సంకా4. తిలక్ వర్మ5. సాహిబ్జాదా ఫర్హాన్6. సూర్యకుమార్ యాదవ్7.జోస్ బట్లర్8.ఇషాన్ కిషన్9. టిమ్ సీఫర్ట్ 10. ట్రావిస్ హెడ్



# అభిషేక్ వైపే మొగ్గు చూపుతున్న కోచ్..

టీ20 వరల్డ్ కప్ 2026లో టీమిండియా విజయవంతంగా సూపర్ 8 రౌండ్‌లోకి అడుగుపెట్టింది. జట్టు మొత్తం ఫుల్ జోష్‌లో ఉన్నప్పటికీ, ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్ మాత్రం ఇప్పుడు అందరినీ ఆందోళనకు గురిచేస్తోంది. వరుసగా డకౌట్ అవుతూ నిరాశపరుస్తున్న ఈ యువ ఆటగాడి భవిష్యత్తు సూపర్ 8లో ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. అయితే టీమ్ మేనేజ్మెంట్ మాత్రం అతనికి పూర్తి మద్దతుగా నిలుస్తుండటం విశేషం.అభిషేక్ శర్మ గణాంకాలు చూస్తుంటే పరిస్థితి కాస్త సీరియస్‌గానే కనిపిస్తోంది. గత ఆరు ఇన్నింగ్స్‌ల్లో అతను ఏకంగా నాలుగు సార్లు సున్నా (డకౌట్) పరుగులకే వెనుదిరిగాడు. ఇందులో రెండు సార్లు ఈ వరల్డ్ కప్ టోర్నీలోనే జరగడం గమనార్హం. మధ్యలో కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా నమీబియాతో జరిగిన మ్యాచ్‌కు కూడా అతను దూరమయ్యాడు. మొదటి బంతి నుంచే భారీ సిక్సర్లు, ఫోర్లు బాదడం అభిషేక్ శైలి. ఈ దూకుడు వల్లే అతను టీ20 ర్యాంకింగ్స్‌లో టాప్ ప్లేస్‌కు చేరుకున్నాడు. కానీ అదే దూకుడు ఇప్పుడు అతనికి శాపంగా మారి వికెట్లు పారేసుకునేలా చేస్తోంది. ఈ వరుస వైఫల్యాలపై టీమిండియా బ్యాటింగ్ కోచ్ సిదాన్షు కోటక్ స్పందించారు. టీ20 లాంటి వేగవంతమైన ఫార్మాట్‌లో బ్యాటర్లు తక్కువ పరుగులకే అవుట్ అవ్వడం చాలా సాధారణ విషయమని ఆయన అన్నారు. దీని గురించి అతిగా విశ్లేషించి బుర్ర పాడు చేసుకోవాల్సిన అవసరం లేదని, అలా చేస్తే ప్రత్యర్థి కంటే మనమే ఎక్కువ అయోమయానికి గురవుతామని అభిప్రాయపడ్డారు. అభిషేక్ శర్మకు గేమ్ ప్లాన్ మీద పూర్తి స్పష్టత ఉందనీ, అనారోగ్యం పాలవ్వకముందు అతను అద్భుతమైన ఇన్నింగ్స్‌లు ఆడాడని కోటక్ గుర్తుచేశారు. టీ20 క్రికెట్‌లో 10 బంతుల్లో 30 పరుగులు చేయడం కూడా చాలా కీలకమని, అభిషేక్ అటాకింగ్ మోడ్‌లో ఉండటమే జట్టుకు ప్లస్ పాయింట్ అని కోచ్ పేర్కొన్నారు. ఒకటి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైనంత మాత్రాన ఆడే పద్ధతిని మార్చుకోవాల్సిన అవసరం లేదని, పిచ్ స్వభావం మరియు పరిస్థితులను బట్టి ప్రణాళికలు మారుస్తామని తెలిపారు. మొత్తానికి సూపర్ 8లో కూడా అభిషేక్ శర్మ తనదైన శైలిలో విరుచుకుపడతాడని మేనేజ్మెంట్ గట్టి నమ్మకంతో ఉంది.



# జమ్మూ కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర

- తొలిసారి ఫైనల్ చేరిన జట్టు
- 67 ఏళ్లలో ఇదే తొలిసారి..!

జమ్మూ కశ్మీర్ రంజీ టీమ్ చరిత్ర సృష్టించింది. 67 ఏళ్ల రంజీ ట్రోఫీ క్రికెట్ చరిత్రలో తొలిసారి ఫైనల్ చేరింది. రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌లో భాగంగా బెంగాల్‌తో జరిగిన సెమీఫైనల్లో సమష్టిగా రాణించిన జమ్మూ కశ్మీర్ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 328 పరుగులు చేసింది. సుదీప్ కుమార్ ఘూరమి(146) సెంచరీతో ఆకట్టుకున్నాడు. అనంతరం జమ్మూ కశ్మీర్ తొలి ఇన్నింగ్స్‌లో 302 పరుగులకు ఆలౌటైంది. భారత పేసర్ మహమ్మద్ షమీ(8/90) కెరీర్ బెస్ట్ ప్రదర్శన కనబర్చాడు. అబ్దుల్ సమద్(82), పరాస్ డోగ్రా(58) హాఫ్ సెంచరీలతో రాణించారు. అయితే రెండో ఇన్నింగ్స్‌లో బెంగాల్ 99 పరుగులకే కుప్పకూలింది. షాబాజ్ అహ్మద్(24) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. జమ్మూ కశ్మీర్ బౌలర్లు ఔకిబ్ నబీ(4/36), సునీల్ కుమార్(4/27) నాలుగేసి వికెట్లతో బెంగాల్ పతనాన్ని శాసించారు. యుద్వీర్ సింగ్ చరక్ 2 వికెట్లు పడగొట్టాడు. నాలుగో రోజు ఆటలో జమ్మూ కశ్మీర్ 4 వికెట్లు కోల్పోయి 126 పరుగులు చేసి విజయాన్నందు కుంది. అబ్దుల్ సమద్(30 నాటౌట్), శుభమ్ పుండిర్(27) రాణించారు. బెంగాల్ బౌలర్లలో ఆకాశ్ దీప్ మూడు వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ ఒక వికెట్ పడగొట్టాడు. మరో సెమీఫైనల్లో కర్ణాటక, ఉత్తరఖాండ్ తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో కర్ణాటక 770 పరుగుల ఆధిక్యంలో ఉంది.

# పాక్ హాకీ టీమ్ దయనీయ పరిస్థితి

- కన్నీటి పర్యంతమైన కెప్టెన్ షకీల్ బట్



ఓవైపు పాకిస్థాన్ క్రికెట్ టీమ్ పేలవ ప్రదర్శనతో సతమతమవుతుంటే మరోవైపు ఆ దేశ హాకీ టీమ్ దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటుంది. ఆస్ట్రేలియా పర్యటనను ముగించుకొని స్వదేశానికి చేరిన పాకిస్థాన్ హాకీ టీమ్ కెప్టెన్ షకీల్ బట్ కన్నీటి పర్యంతమయ్యాడు. లాహోర్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడిన షకీల్ బట్.. ఆస్ట్రేలియా పర్యటనలో తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నామని ఆవేదన వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ హాకీ ఫెడరేషన్ పాలనా వైఫల్యాలపై అసహనం వ్యక్తం చేశాడు.ఆస్ట్రేలియాలో వంటగదిని శుభ్రం చేయడంతో పాటు పాత్రలు కడగాల్సి వచ్చిందని చెప్పాడు. ఇలాంటి దయనీయమైన పరిస్థితుల్లో విజయాలు ఎలా సాధిస్తామని ప్రశ్నించాడు. ప్రస్తుత హాకీ పాలక వర్గంతో ముందుకు సాగలేమని స్పష్టం చేశాడు. ఆస్ట్రేలియా పర్యనటకు వెళ్లిన పాకిస్థాన్ హాకీ టీమ్‌కు సరైన వసతులు లభించలేదు. సిడ్నీ విమానాశ్రయంలో దిగిన పాక్ ఆటగాళ్లకు 13 గంటల పాటు ఆకలి, దప్పికలతో అలమటించారు. హోటల్‌కు వెళ్లగా.. ముందస్తు చెల్లింపులు జరగలేదని గదులు ఇచ్చేందుకు నిరాకరించారు. దాంతో పాక్ ఆటగాళ్లు ఆస్ట్రేలియా వీధుల్లో నిరాశ్రయులై తిరిగారు. అనంతరం వారికి బస లభించింది. ఈ ఘటన జరిగిన మరుసటి రోజే జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 3-2తో పాకిస్థాన్ చిత్తయ్యింది. ఆ తర్వాత జర్మనీతో జరిగిన మ్యాచ్‌లోనూ ఓటమిపాలైంది. పాకిస్థాన్ స్పోర్ట్స్ బోర్డు ఈ పర్యటన కోసం హాకీ ఫెడరేషన్‌కు సుమారు కోటి రూపాయలు వరకు కేటాయించింది. కానీ, నిధుల ఖర్చుపై అడ్మినిస్ట్రేషన్ స్పష్టత ఇవ్వలేదని షకీల్ బట్ తెలిపాడు. 13 రోజులు బస చేయాల్సిన చోట కేవలం 10 రోజులకే హోటల్ బుకింగ్ చేశారని, చివరి మూడు రోజులు చౌకైన హోటళ్లకు తరలించారని ఆరోపించాడు. ఈ ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన పాకిస్థాన్ ప్రధాని హెహబాజ్ షరీఫ్ సమగ్ర విచారణకు ఆదేశించారు. మీడియాతో మాట్లాడితే క్రమశిక్షణా చర్యల బెదిరింపులు ఉంటాయని తెలిసినా.. ఆస్ట్రేలియాలో పడ్డ అవమానాన్ని షకీల్ బట్ ధైర్యంగా బయటపెట్టాడు.

# భారీ స్కోర్ లక్ష్యంగా బరిలోకి టీమిండియా

టీ20 వరల్డ్ కప్ 2026లో విజయం సాధించేందుకు టీమిండియా ముందుగానే పక్కా ప్రణాళికతో ముందుకెళ్తోంది. ఇప్పటివరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లో భారత్ అద్భుత విజయాలు నమోదు చేసింది. తొలి మ్యాచ్‌లో ఖూాను, రెండో మ్యాచ్‌లో నమీబియాను ఓడించిన భారత జట్టు, మూడో మ్యాచ్‌లో పాకిస్తాన్‌పై ఘన విజయం సాధించింది. కొద్ది రోజుల్లోనే సూపర్-8 దశ ప్రారంభం కానుంది. సూపర్-8లో జట్లు రెండు గ్రూపులుగా విడగొట్టబడతాయి. గ్రూప్ స్టేజ్‌లో భారత్ చివరి మ్యాచ్ నెదర్లాండ్స్‌తో ఆడనుంది. ఈ మ్యాచ్‌కు ముందే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూపర్-8 కోసం టీమిండియా పర్ఫెక్ట్ ప్లేయింగ్ ఎలెవన్‌ను సిద్ధం చేశారని సమాచారం. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియం నీలి జెండాలతో నిండిపోనుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. భారత్ ఈ మ్యాచ్‌ను తప్పకుండా గెలిచి, బోర్డుపై భారీ స్కోర్ నమోదు చేయాలనే లక్ష్యంతో బరిలోకి దిగనుంది. హోం గ్రౌండ్‌లో నెదర్లాండ్స్‌ను ఓడించి సెమీఫైనల్ దిశగా బలమైన అడుగు వేయాలని టీమిండియా భావిస్తోంది. వర్షం అంతరాయం లేకుండా మ్యాచ్ జరిగితే, క్రికెట్ అభిమానులకు హై-వోల్టేజ్ డ్రామా చూడడానికి సిద్ధంగా ఉంది. ఈ మ్యాచ్ అనంతరం ఫిబ్రవరి 21 నుంచి సూపర్-8 పోరాటాలు మొదలవుతాయి. 21న జరిగే సూపర్-8 మ్యాచ్‌కు ఇంకా అర్హత సాధించిన జట్టు ఖరారు కాలేదు. అయితే ఫిబ్రవరి 22న ఇంగ్లాండ్ వర్సెస్ శ్రీలంక, భారత్ వర్సెస్ దక్షిణాఫ్రికా మ్యాచ్‌లు ఫిక్స్ అయ్యాయి. ఈ కీలక దశకు ముందు, టీమిండియా తమ లోపాలపై పని చేసి సూపర్-8కు మరింత బలంగా సిద్ధమవుతోంది. ముఖ్యంగా దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో మెరుగైన ప్రదర్శన లక్ష్యంగా ప్రాక్టీస్ చేస్తోంది. సూపర్-8లో భారత్ తొలి మ్యాచ్ దక్షిణాఫ్రికాతో ఉంటుంది. ఓపెనింగ్ జోడీగా ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మలు బరిలోకి దిగే అవకాశం ఉంది. మూడో స్థానంలో తిలక్ వర్మ బ్యాటింగ్ చేయనున్నాడు. తొలి మ్యాచ్‌లో దూకుడుగా ఆడినప్పటికీ 25 పరుగులకే ఔట్ అయ్యాడు. రెండో, మూడో మ్యాచ్‌ల్లో కూడా అతడు 25 పరుగులే చేయగలిగాడు. నాలుగో స్థానంలో ఎప్పటిలాగే టీమిండియా నాయకుడు సూర్యకుమార్ యాదవ్ కనిపించనున్నాడు. తొలి మ్యాచ్‌లో అతని కెప్టెన్సీ ఇన్నింగ్స్ జట్టుకు విజయం అందించింది. అతని 84 పరుగుల ఇన్నింగ్స్‌ను అభిమానులు చాలా కాలం గుర్తుంచుకుంటారు. ఐదో స్థానంలో శివమ్ దూబే ఆడనున్నాడు. ఆరవ స్థానంలో ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఉండగా, ఏడో స్థానంలో అక్షర్ పటేల్ కనిపిస్తాడు. బౌలింగ్ విభాగంలో అర్షదీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా వేగబౌలింగ్



# టీ20 వరల్డ్ కప్ నుంచి మతీషా పతిరానా అవుట్



శ్రీలంక క్రికెట్ జట్టుకు, ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్‌కతా నైట్ రైడర్స్‌కి భారీ షాక్ తగిలింది. శ్రీలంక స్టార్ పేసర్, బేబీ మలింగగా పిలవబడే మతీషా పతిరానా గాయం కారణంగా టీ20 వరల్డ్ కప్ 2026 నుంచి దాదాపుగా నిష్క్రమించాడు. కేవలం శ్రీలంకకే కాకుండా, అతన్ని భారీ ధరకు కొనుగోలు చేసిన కేకేఆర్‌కు కూడా ఇది పెద్ద తలనొప్పిగా మారింది. టీ20 వరల్డ్ కప్ గ్రూప్ స్టేజ్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో పతిరానా గాయపడ్డాడు. తన మొదటి ఓవర్ (ఇన్నింగ్స్ 3వ ఓవర్) వేస్తున్న సమయంలో, నాలుగో బంతి వేసిన వెంటనే ఎడమ కాలి హామ్‌స్ట్రింగ్ నొప్పితో మైదానంలోనే కుప్పకూలాడు. నొప్పితో విలవిలలాడిన పతిరానాను ఫిజియోలు మైదానం వెలుపలికి తీసుకెళ్లారు. ఆ ఓవర్‌లోని మిగిలిన రెండు బంతులను కెప్టెన్ దసున్ శనక పూర్తి చేయాల్సి వచ్చింది.తాజా సమాచారం ప్రకారం.. పతిరానా కనీసం 3 నుంచి 4 వారాల పాటు ఆటకు దూరమయ్యే అవకాశం ఉంది. దీనివల్ల శ్రీలంక సూపర్-8 రౌండ్‌కు అర్హత సాధించినప్పటికీ, పతిరానా అందుబాటులో ఉండకపోవచ్చు. అతని స్థానంలో దిల్షాన్ మధుశంక లేదా బినుర ఫెర్నాండో జట్టులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఆకాశమే హద్దుగా చెలరేగిన సాహిబ్‌జాదా ఫర్హాన్

టీ20 వరల్డ్ కప్ 2026 రసవత్తరంగా సాగుతోంది. నమీబియాతో జరిగిన కీలక పోరులో పాకిస్థాన్ ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. పసికూన బౌలింగ్‌ను చీల్చి చెండాడుతూ కెరీర్‌లో మొట్టమొదటి అంతర్జాతీయ టీ20 సెంచరీని నమోదు చేశాడు. కేవలం 57 బంతుల్లోనే 11 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో వంద మార్కును అందుకున్న ఫర్హాన్, ఈ క్రమంలో టీమిండియా స్టార్ బ్యాటర్ ఈషాన్ కిషన్‌ను వెనక్కి నెట్టి సరికొత్త రికార్డులను తన ఖాతాలో వేసుకున్నాడు. మ్యాచ్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన ఫర్హాన్.. చివరి వరకు నాటౌట్‌గా నిలిచి 58 బంతుల్లో 100 పరుగులు పూర్తి చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 172.4గా నమోదైంది. గతంలో అతని అత్యుత్తమ స్కోరు 80 పరుగులు కాగా, ఇప్పుడా రికార్డును అధిగమించాడు.



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# మళ్లీ తెరపైకి శివాజీ-లయ జోడీ..

## మార్చి 6న 'సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని'



ఒకప్పుడు తమ నటనతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన నటుడు శివాజీ, లయల జోడీ చాలా కాలం తర్వాత మళ్లీ వెండితెరపై సందడి చేయబోతోంది. వీరిద్దరూ ప్రధాన పాత్రలలో నటిస్తున్న కొత్త చిత్రం 'సాంప్రదాయిని సుప్పినీ సుద్దపూసని'. ఈ సినిమా మార్చి 6న థియేటర్లలో విడుదల కానున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.కుటుంబం, పరిస్థితులు, నేరం, ఇన్వెస్టిగేషన్ అనే అంశాలతో సినిమా గ్రిప్పింగ్‌గా సాగుతుందని మేకర్స్ తెలిపారు. ఆద్యంతం వినోదంతో పాటు ఉత్కంఠను కూడా పంచేలా ఈ చిత్రం ఉండబోతోందని స్పష్టమవుతోంది.ఈ సినిమాకు మరో ప్రత్యేకత ఏమిటంటే, నటుడు శివాజీనే స్వయంగా నిర్మాతగా వ్యవహరించడం. శ్రీ శివాజీ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆయనే ఈ చిత్రాన్ని నిర్మించారు. సుధీర్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అలీ, ధన్‌రాజ్, ప్రిన్స్, జబర్దస్త్ ఇమ్మాన్యుయేల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. రంజిన్ రాజ్ సంగీతం అందిస్తున్నారు. చాలా ఏళ్ల తర్వాత శివాజీ-లయల కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

# ది కేరళ స్టోరీ సీక్వెల్..ట్రైలర్ విడుదల

## సంచలనం సృష్టిస్తున్న ట్రైలర్




2023లో బాక్సాఫీస్ వద్ద వివాదాలు సృష్టించిన 'ది కేరళ స్టోరీ' చిత్రానికి సీక్వెల్‌గా 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్' ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 27న ఈ సినిమా విడుదల కానున్న నేపథ్యంలో, తాజాగా చిత్ర యూనిట్ ట్రైలర్‌ను విడుదల చేయగా.. ఈ ట్రైలర్ సామాజిక మాధ్యమాల్లో పెను దుమారం రేపుతోంది. మొదటి భాగం కంటే ఈ సీక్వెల్ మరింత వివాదాస్పదంగా, అత్యంత తీవ్రమైన అంశాలతో రూపొందినట్లు ట్రైలర్ చూస్తుంటే స్పష్టమవుతోంది. రాబోయే 25 ఏళ్లలో భారత్ ఇస్లామిక్ రాజ్యంగా మారుతుంది అనే వివాదాస్పద డైలాగ్‌తో ఈ ట్రైలర్ ప్రారంభంకాగా.. ఈసారి దర్శకుడు కామాఖ్య నారాయణ్ సింగ్ కథను కేవలం కేరళకే పరిమితం చేయకుండా.. రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్నట్లు చెబుతున్న బలవంతపు మత మార్పిడిలు, లవ్ జిహాద్ వంటి అంశాలను ఇందులో చూపించారు. నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించిన ఈ చిత్రంలో గతంలో నటించిన అదా శర్మ స్థానంలో ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రలు పోషించారు. మత మార్పిడికి నిరాకరించిన యువతులను చిత్రహింసలకు గురిచేయడం, బలవంతంగా గొడ్డు మాంసం తినిపించడం వంటి కఠినమైన దృశ్యాలను మేకర్స్ ఈ ట్రైలర్‌లో పొందుపరిచారు.

# నువ్వే నా సపోర్ట్ సిస్టమ్...

## అర్ధాంగి సురేఖపై చిరంజీవి ఆసక్తికర పోస్ట్

మెగాస్టార్ చిరంజీవి తన భార్య సురేఖ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో ఒక హృద్యమైన పోస్ట్ చేశారు. ఆమె తన జీవితంలో ఎంత ముఖ్యమైనదో వివరిస్తూ, కొన్ని అరుదైన ఫోటోలను పంచుకున్నారు. తమ కుటుంబాన్ని ప్రేమతో కలిపి ఉంచే కేంద్రకం సురేఖేనని ఆయన అభివర్ణించారు. ముఖ్యంగా అన్ని సమయాల్లో తన సపోర్ట్ సిస్టమ్ సురేఖేనని గర్వంగా తెలిపారు.

"నా ప్రతి అడుగులో నా వెంట నడిచిన నా ప్రియమైన సురేఖకు జన్మదిన శుభాకాంక్షలు.

1980 ఫిబ్రవరి 20న మన వివాహం జరిగిన రోజు నుంచి నువ్వే నాకు అతిపెద్ద బలం. ఈ రోజు (ఫిబ్రవరి 18) నీ పుట్టినరోజు, అలాగే మరికొద్ది రోజుల్లో రాబోతున్న మన పెళ్లి రోజును జరుపుకుంటున్న ఈ సమయంలో నా హృదయం కృతజ్ఞతతో నిండిపోయింది.మా కుటుంబానికి నువ్వే కేంద్రకం. అందరినీ ప్రేమతో కలిపి ఉంచే శక్తివి నువ్వు. నా కుటుంబ సభ్యులను నీ సొంతవాళ్లుగా భావించావు, ప్రతి క్షణం వారికి అండగా నిలబడ్డావు. మా అమ్మానాన్నలు నిన్ను ఎంతగానో ప్రేమించినట్టే, నువ్వు కూడా వారికి నిజమైన కూతురివి అయ్యావు.నా విజయం వెనుక రహస్యం ఏంటని ఎవరైనా నన్ను అడిగితే, అది నా ప్రతిభో, కష్టమో కాదు, "అది నువ్వే" అని చెబుతాను. ఎందుకంటే, నువ్వు అన్ని బాధ్యతలను మౌనంగా మోయడం వల్లే నేను నా వృత్తి మీద పూర్తిగా దృష్టి పెట్టగలిగాను.ప్రతి కష్టంలో, ప్రతి వేడుకలో మనందరినీ కలిపి ఉంచేది నువ్వే. నువ్వు కేవలం నా భార్యవి మాత్రమే కాదు, నా బలం, నా సపోర్ట్ సిస్టమ్, నా శాంతి. నీ పుట్టినరోజున, మన పెళ్లిరోజు దగ్గర పడుతున్న సందర్భంగా మనస్ఫూర్తిగా ఒకటి చెప్పాలనుకుంటున్నాను – ఈ రోజు నేను ఇలా ఉన్నానంటే దానికి కారణం నువ్వే. ఎప్పటికీ ప్రేమతో..." అంటూ చిరంజీవి ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా కొన్ని ఆసక్తికర ఫొటోలను కూడా పంచుకున్నారు.




# గ్లోబల్ స్టార్ కాబోతున్న ప్రియమణి!



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కు వెళ్లిన ప్రియమణి... పలు వెబ్ సిరీస్ లలో కూడా నటిస్తూ బిజీగా ఉంటోంది. ఇప్పుడు హాలీవుడ్ మూవీలో నటించేందుకు సిద్ధమవుతోంది. ఇండో–అమెరికన్ చిత్రంలో ప్రియమణి ప్రధాన పాత్రకు ఎంపికయింది. బాలీవుడ్ నటుడు మోహిత్ రైనాతో కలిసి ఆమె ఈ అంతర్జాతీయ చిత్రంలో నటించబోతోంది.హర్ష్ మహదేశ్వర్ దర్శకత్వం వహించనున్న ఈ సినిమాను అమెరికాకు చెందిన రెడ్ బైసన్ ప్రొడక్షన్స్, ముంబైలోని అజూర్ ఎంటర్టైన్మెంట్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా నిర్మాణ సంస్థలు అధికారికంగా ప్రకటించాయి.భారతీయ, అమెరికా సంస్కృతుల కలయికతో, ఒక వలస కుటుంబం ఎదుర్కొనే భావోద్వేగపూరిత ప్రయాణమే ఈ సినిమా కథాంశం. హాలీవుడ్ సూపర్ హిట్ సినిమాలకు పనిచేసిన అగ్రశ్రేణి సాంకేతిక నిపుణులు ఈ ప్రాజెక్ట్ కోసం పనిచేస్తుండటం గమనార్హం. ఈ సినిమా షూటింగ్ ఏప్రిల్ లో ప్రారంభం కానుంది.

# రుక్మిణీ బాలీవుడ్ లో బ్యాక్ టూ బ్యాక్!

రుక్మిణీ వసంత్ సౌత్ ఇండస్ట్రీలో మారుమ్రోగుతోన్న పేరు ఇది. –కాంతార చాప్టర్ వన్– లో కనకవతి పాత్రతో అమ్మడు ఊహించని రేంజ్ లో కనెక్ట్ అయింది. అందం, అభినయంతో తెలుగు ఆడియన్స్ కు మరింత దగ్గరైంది. అంతేనా వరుసగా పాన్ ఇండియా చిత్రాలకు కమిట్ అవుతూ అంతకంతకు సంచలనం అవుతోంది. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తోన్న –టాక్సిక్– లో అమ్మడు కీలక పాత్ర పోషిస్తోంది. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తోన్న మరో పాన్ ఇండియా చిత్రం –డ్రాగన్– లోనూ ఛాన్స్ అందుకుంది. ప్రశాంత్ నీల్ దర్శకత్వం వహిస్తోన్నఈ యాక్షన్ థ్రిల్లర్ పై అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. మరిన్ని కొత్త ప్రాజెక్ట్ లు అందుకుంటుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. టాలీవుడ్ సీనియర్ హీరోలకు అమ్మడు పర్ఫెక్ట్ ఛాయిస్ గా నెట్టింట వైరల్ అవుతోంది. తెలుగులో ఒక్క సినిమా కూడా చేయకుండా ఓరేంజ్ లో పాపులారిటీ సంపాదించింది. స్ట్రెయిట్ చిత్రంతో హిట్ అందుకుంటే రెట్టింపు క్రేజ్ తో దూసుకుపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇదే ఊపులో రుక్మిణీ బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అవుతోంది. కార్తీక్ ఆర్యన్ హీరోగా –కిల్– ఫేం నిఖిల్ నగేష్ ఓ చిత్రం తెరకెక్కించడానికి రెడీ అవుతున్నారు. ఇందులో కార్తీక్ కి జోడీగా రుక్మిణీ వసంత్ ను తీసు కుంటున్నట్లు వార్తలొస్తున్నాయి.ఇదొక ఇంటెన్స్ యాక్షన్ రొమాంటిక్ డ్రామాగా రూపొందుతుంది. టి సిరీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. వాస్తవానికి ఇదే చిత్రంలో హీరోయిన్ గా అలియాభట్ ను తీసుకోవాలనుకున్నారు. ఆమె తో డిస్కషన్ కూడా జరిగింది. కానీ అలియా బిజీ షెడ్యూల్ కారణంగా నో చెప్పింది. దీంతో బాలీవుడ్ హీరోయిన్లు అందర్నీ పక్కన బెట్టి సౌత్ భామ వైపు చూసారు. అలా రుక్మిణికి ఛాన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. అంతేనే ఈ ప్రాజెక్ట్ ప్రపోజల్ దశలో ఉండగానే –ప్రళయ్– ఓ జోంబీ చిత్రంలోనూ ఛాన్స్ అందుకుందనే వార్త వైరల్ గా మారింది. రణ వీర్ సింగ్ కథానాయకుడిగా జై మెహతా దర్శకత్వంలో ఈ చిత్రానికి సంబంధించి ప్రణాళిక సిద్ధమవుతోంది. ఇందులోనూ హీరోయిన్ గా రుక్మిణీ వసంత్ అయితే బాగుంటుందని భావిస్తున్నారుట. ఈ ఛాన్స్ గనుక రుక్మిణీ అందుకోగలిగితే అమ్మడి కెరీర్ కు మరో టర్నింగ్ పాయింట్ గా నిలుస్తుంది. ప్రస్తుతం బాలీవుడ్ హీరోల్లో రణవీర్ సింగ్ టాప్ లో కొనసాగుతున్నాడు. –ధురంధర్– విజయంతో అతడి రేంజ్ రెట్టింపు అయిన క్రమంలో అతడితో నటిం చడానికి ఎంతో మంది బాలీవుడ్ భామలు పోటీ పడుతున్నారు. ఇందులో సీనియర్ భామలు కూడా ఉన్నారు. వారెవరికీ రాని గొప్ప అవకాశం రుక్మిణీ వసంత్ కి వస్తున్నట్లే.





# నిర్మాతకు విలువ లేదు

## ప్రస్తుతం నిర్మాతల పరిస్థితిపై దిల్ రాజు ఆసక్తికర వ్యాఖ్యలు

నిర్మాతకు ఈరోజుల్లో విలువ లేదని ప్రముఖ సినీ నిర్మాత దిల్ రాజు అన్నారు. నిర్మాత అంటే 'ఇచ్చేవాడు' అని, కానీ ఇప్పుడు ఇచ్చిన వారిని శాసించే స్థాయిలో పరిశ్రమ ఉందని అన్నారు. సీనియర్ ప్రొడ్యూసర్ అట్లూరి పూర్ణచంద్రరావుకు సంబంధించి ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, తాను చిత్ర పరిశ్రమలోకి వచ్చిన తర్వాత పూర్ణచంద్రరావు కొన్ని సినిమాలనే నిర్మించారని అన్నారు.తన 'దిల్' చిత్రాన్ని హిందీలో తీస్తానని, హక్కుల గురించి పూర్ణచంద్రరావు తనను అడిగారని గుర్తు చేసుకున్నారు. ఆయన నిర్మిస్తానంటే హక్కులు ఉచితంగా ఇస్తానని చెప్పానని తెలిపారు. 87 చిత్రాలను నిర్మించిన అట్లూరి సమర్పణలో తాను ఒక సినిమాను నిర్మిస్తానని ప్రకటించారు. విలువలతో కూడిన చిత్రాన్ని నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613